www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

UDYAM - TS-25-0027265

రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..!!

మీకు జర్నలిజంపై ఆసక్తి ఉందా.. అయితే ఆ అవకాశాన్ని మీకు మేం కల్పిస్తాం. స్థానిక సమస్యలపై అవగాహన ఉంటే చాలు. సమాజహితమే లక్ష్యంగా వేసే తొలిఅడుగే ఈ తొలిఅడుగు దినపత్రిక ముఖ్య ఉద్దేశం, ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతు, అవినీతిపై సమర శంఖాన్ని పూరిస్తున్న తొలిఅడుగు దినపత్రికలో పనిచేయుటకు ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మెదక్, హైదరబాద్ జిల్లాలు, నియోజకవర్గాలలో పనిచేయుటకు ఇన్‌చార్జిలు మండల రిపోర్టర్లు కావలెను. జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది.

సంప్రదించవలసిన నెం.

944 0884 331

హైదరాబాద్, అమరావతి | సంపుటి : 02 | సంచిక : 47 | బుధవారం 23 జూలై 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 08 | వెల: 04

## అంతంతమాత్రంగానే
# సౌర విద్యుత్తు

### మోడల్ సోలార్ విలేజ్‌కి కోటి రూపాయల నజరానా - కానీ!

### నామమాత్రంగా సాగుతున్న మోడల్ సోలార్ విలేజ్ పథకం

### రూ.కోటి నజరానా ప్రకటించినా ఆసక్తి అంతంతమాత్రంగానే



హైదరాబాద్

పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు పీఎం సూర్యఘర్, ముఫ్త్ బిజిలీ యోజనలో భాగంగా చేపట్టిన మోడల్ సోలార్ విలేజ్ పథకం ఆశించిన ఫలితాలివ్వటం లేదు. సౌర విద్యుత్తు ఉపయోగించడంలో ఆదర్శంగా నిలిచిన గ్రామాలకు కేంద్ర ప్రభుత్వం రూ.కోటి నజరానా ప్రకటించినా ఆసక్తి అంతంతమాత్రంగానే ఉంది.
ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో 5వేల కంటే ఎక్కువ జనాభా కలిగిన 22 గ్రామాలు ఎంపికైనా సౌరపలకలు అమర్చేందుకు ప్రజలు నుంచి స్పందన తక్కువైంది. ఖమ్మం జిల్లాలో ఏప్రిల్? 4న పోటీలు మొదలవగా, అక్టోబరు 3వరకు కొనసాగనున్నాయి. ఎంపికైన ఎనిమిది గ్రామాల్లో 17 యూనిట్లతో తల్లాడ మొదటి స్థానంలో ఉంది. నేలకొండపల్లి(4), కందుకూరు(2), అన్నారుగూడెం(2) రెండో స్థానంలో నిలిచాయి. మిగిలిన గ్రామాల్లో సౌరపలకలు అమర్చలేదు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్తు అందిస్తుండడంతో 'మోడల్ సోలార్ విలేజ్' పథకానికి ప్రతిబంధకంగా మారింది. గ్రామీణ ప్రాంతాల్లో సుమారు 80శాతం వినియోగదారులు 200 యూనిట్లలోపే విద్యుత్తును - మిగతా3లో

## నగర వ్యాప్తంగా భారీ వర్షం



హైదరాబాద్

మరికాసేపట్లో నగర వ్యాప్తంగా కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. ఈ మేరకు హైదరాబాద్ వాతావరణ కేం ద్రం ఒక ప్రకటన విడుదల చేసింది. జీహెచ్ఎంసీ సహా నగర పరి సర ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షం కురవనుందని వాతా వరణ శాఖ అధికారులు తెలిపారు. ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రావొద్దని హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యంగా హైదరాబాధ్‌లోనితదితర ప్రాంతాల్లో రెండు గంటల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ అధికారులు తెలిపారు. రాత్రి సమయంలోనూ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. మరోవైపు సైబరాబాద్ పోలీసుల సైతం కీలక అడ్వైజరీ జారీ చేశారు. వాతావరణ సూచన దృష్ట్యా.. - మిగతా3లో



### పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో
## తెలంగాణ అపూర్వ ప్రగతి సాధించింది

- 2013 నుంచి 2024 వరకు రాష్ట్ర తలసరి ఆదాయం 84.3 శాతం పెరిగింది

హైదరాబాద్

పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగా ణ అపూర్వ ప్రగతి సాధించిందని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తెలిపారు. 2013 నుంచి 2024 వరకు రాష్ట్ర తలసరి ఆదాయం 84.3 శాతం పెరిగిందని అన్నారు. - మిగతా3లో

## బీసీలను మోసం చేయడమే
# కాంగ్రెస్ అసలు వైఖరి

- 42 శాతం రిజర్వేషన్ మొదలుకొని బీసీ డిక్లరేషన్ వరకు అడుగడుగునా బీసీలను మోసం చేయడమే కాంగ్రెస్ అసలు వైఖరి



హైదరాబాద్

స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ మొదలుకొని బీసీ డిక్లరేషన్ వరకు అడుగడుగునా బీసీలను మోసం చేయడమే కాంగ్రెస్ అసలు వైఖరి అని బీఆర్ఎస్ పార్టీ ధ్వజమెత్తింది. అందుబాటులో ఉన్న బీసీ నేతలతో కేటీఆర్ సమావేశమై బీసీలకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసంపై చర్చించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి మోసపూరిత వైఖరినే అనుసరిస్తుందని - మిగతా3లో



### రామచందర్‌రావుకు దళిత బహుజనులంటే
# చిన్నచూపు

- టీ బీజేపీ చీఫ్ రామ్ చందర్‌రావుకి భట్టి విక్రమార్క స్ట్రాంగ్ కౌంటర్
- లీగల్ నోటీస్‌లకు తాను భయపడేవాడిని కాదు
- ఆయన ఇచ్చిన నోటీస్‌లకు సమాధానం చెబుతా

హైదరాబాద్

బీజేపీ తెలంగాణ అధ్యక్షులు రామ్ చందర్‌రావుకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. రామ్ చందర్ రావు భట్టికి పంపించిన లీగల్ నోటీస్‌లపై ఆయన స్పందించారు. లీగల్ నోటీస్‌లకు తాను భయపడేవాడిని కాదని.. ఆయన ఇచ్చిన నోటీస్‌లకు సమాధానం చెబుతానని తెలిపారు. మంగళవారం తెలంగాణ సచివాలయంలో మల్లు భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. రామచందర్‌రావుకు దళిత బహుజనులంటే చిన్నచూపు ఉందని ధ్వజమెత్తారు. వారికి మేలుచేసే పనులకు అడ్డు తగలడం బీజేపీ - మిగతా3లో

## కొత్త రేషన్ కార్డుదారులకు
# గుడ్‌న్యూస్

- ఫ్రీ కరెంట్, రూ.500కే వంటగ్యాస్ వర్తింపు
- పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు తాజాగా అవకాశం కల్పించిన ప్రభుత్వం
- ఉచిత విద్యుత్తు వంటివాటికి రేషన్ కార్డు తప్పనిసరి
- పదేళ్లుగా రేషన్ కార్డులు ఇప్పటి వరకు మంజూరు కాకపోవడంతో గత, ప్రస్తుత ప్రభుత్వాల్లో వివిధ పథకాలకు చాలా మంది అర్హులు దూరమయ్యారు.
- ప్రస్తుతం ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేస్తుండటంతో లబ్ధిదారుల్లో ఆశలు




హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా పలు పథకాలను అమలు చేసింది. వీటిలో ముఖ్యంగా మహాలక్ష్మిలో రూ.500కు వంట గ్యాస్, గృహ జ్యోతిలో 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్తు వంటి వాటికి రేషన్ కార్డులు తప్పనిసరిగా ఉండాల్సి ఉంటుంది. పదేళ్లుగా రేషన్ కార్డులు ఇప్పటి వరకు మంజూరు కాకపోవడంతో గత, ప్రస్తుత ప్రభుత్వాల్లో వివిధ పథకాలకు చాలా మంది అర్హులు దూరమయ్యారు. ప్రస్తుతం ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేస్తుండటంతో లబ్ధిదారుల్లో ఆశలు చిగురించాయి. రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి, గృహజ్యోతి పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు తాజాగా అవకాశం కల్పించింది. దీంతో లబ్ధిదారులు ఎంపీడీవో కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకుంటున్నారు. - మిగతా3లో



## కాంగ్రెస్‌కు బిగ్ షాక్

- 2018-2019 సంవత్సరానికి గానూ రూ.199.5 కోట్ల ట్యాక్స్
- మినహాయింపు ఇవ్వాలని కోరిన కాంగ్రెస్
- కాంగ్రెస్ విజ్ఞప్తిని తిరస్కరించిన ఇన్‌కమ్ ట్యాక్స్ ట్రిబ్యూనల్



## మీ ఎకానమీని కూల్చేస్తాం

- భారత్, చైనాలకు అమెరికా సెనేటర్ వార్నింగ్
- ధర తక్కువగా ఉందని రష్యా వద్ద క్రూడాయిల్‌ను కొనుగోలు చేయాలని చూస్తే మీ ఆర్థిక వ్యవస్థను నిట్ట నిలువునా కూల్చేస్తాం
- మీరు (భారత్,చైనా, బ్రెజిల్) చేస్తున్నది రక్తపాతం

## రాష్ట్రం నుంచి ఎన్నికైన
## భాజపా ఎంపీలు రాజీనామా చేయాలి



- "రామచందర్‌రావు మరోసారి తన నిజస్వరూపం బయట పెట్టుకున్నారు
- బీసీల రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చడం అసాధ్యం అంటున్నారు
- పొరుగు రాష్ట్రం తమిళనాడులో రిజర్వేషన్లు పెంచారు.

## రాష్ట్రపతికి కోర్టు గడువు విధించవచ్చా?

- కేంద్ర, రాష్ట్రాలకు సుప్రీం నోటీసులు
- శాసనసభలు ఆమోదించిన బిల్లులపై ఆయా రాష్ట్రాల గవర్నర్లు, రాష్ట్రపతి ఒక కాల వ్యవధిలోగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్న గత ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు
- అభిప్రాయాలు తెలియజేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అత్యున్నత న్యాయస్థానం నోటీసులు
- తనకు రాజ్యాంగంలోని 143(1) అధికరణం ద్వారా సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకొని 14 కీలక ప్రశ్నలను అత్యన్నత న్యాయస్థానం ముందుంచిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము





## రైతుల అవసరాలను తీర్చేందుకు అవసరమైన ఎరువులు ఉన్నాయి

- డీఏపీ ఎరువుల లభ్యతపై రాజ్యసభలో కేంద్రమంత్రి కీలక ప్రకటన..!
- ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో భారతదేశం 9.74 లక్షల టన్నుల డై-అమ్మోనియం ఫాస్ఫేట్‌ని దిగుమతి చేసుకుంది

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక
UDYAM - TS-25-0027265

# ‘మీ ఎకానమీని కూల్చేస్తాం’



**వాషింగ్టన్:** ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్న రష్యాను ఆర్థికంగా దెబ్బకొట్టేందుకు అమెరికా ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. ఇందులో భాగంగా అమెరికా కాంగ్రెస్ (పార్లమెంటు) సభ్యుడు లిండ్సే గ్రాహం భారత్, చైనాతో పాటు ఇతర దేశాలకు హెచ్చరికలు జారీ చేశారు. ధర తక్కువగా ఉందని రష్యా వద్ద క్రూడాయిల్‌ను కొనుగోలు చేయాలని చూస్తే మీ ఆర్థిక వ్యవస్థను నిట్ట నిలువునా కూల్చేస్తామని ఆయా దేశాలకు వార్నింగ్ ఇచ్చారు. ఇంతకు ముందు గ్రాహం రష్యా నుంచి ఆయా ఉత్పత్తుల్ని కొనుగోలు చేస్తున్న దేశాలపై 500 శాతం టారిఫ్ విధించాలనే ప్రతిపాదనలు తెచ్చారు. ఈ క్రమంలో మరోసారి టారిఫ్ ధరల్ని ప్రస్తావిస్తూ ఆయా దేశాలపై విమర్శలు గుప్పించారు. ఫాక్స్ మీడియాతో మాట్లాడుతూ.. ‘రష్యా వద్ద తక్కువ ధరకే ఆయిల్ దొరుకుతుందని కొనుగోలు చేస్తున్న బ్రెజిల్,చైనాతో పాటు భారత్‌కు నేను చెప్తున్నది ఒకటే. కీవ్ వద్ద ఆయిల్ కొనుగోలు చేస్తున్న దేశాలతో ఈ యుద్ధం(టారిఫ్) కొనసాగుతుంది. ఈ యుద్ధంలో సంబంధిత దేశాల్ని చీల్చి చెండాడుతాం. ఆర్థిక వ్యవస్థను కూల్చేస్తామని పునరుద్ఘాటించారు.

మీరు (భారత్,చైనా, బ్రెజిల్) చేస్తున్నది రక్తపాతం. ఎవరైనా అతన్ని ఆపే వరకు అతను (పుతిన్) ఆగడు అంటూనే.. రష్యాపై ప్రత్యక్షంగా బెదిరింపులకు దిగారు. ట్రంప్‌తో ఆటలాడుకోవాలని చూస్తే ప్రమాదాన్ని ఏరికోరి తెచ్చుకున్నట్లే. మీ చేష్టల ఫలితంగా మీ దేశ ఆర్థిక వ్యవస్థకే నష్టం వాటిల్లుతుందని ధ్వజమెత్తారు. కాగా, ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్న రష్యా తీరును అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తప్పుబడుతూ వస్తున్నారు. ఈ క్రమంలో యుద్ధాన్ని ఆపేలా చర్చలకు రావాలని ట్రంప్.. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను ఆదేశించారు. ఈ బెదిరింపుల్ని రష్యా ఖండించింది. అమెరికా మాపై ఎలాంటి ఆంక్షలు విధించినా ఎదుర్కొనేందుకు తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేసింది.

# ధన్‌ఖడ్ రాజీనామా.. కారణాలు అవేనా?



**ఇంటర్నెట్ డెస్క్:** ఉపరాష్ట్రపతిగా ఇంకా రెండేళ్ల పదవీకాలం ఉన్నప్పటికీ రాజీనామా చేస్తూ జగదీప్ ధన్‌ఖడ్ తీసుకున్న అనూహ్య నిర్ణయం దేశ రాజకీయాల్లో సంచలనం రేపింది. అనారోగ్య కారణాలతోనే రాజీనామా చేసినట్లు ఆయన పేర్కొన్నప్పటికీ విపక్షాలు మాత్రం అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ వ్యవహారంపై అధికార కూటమి నేతలు మౌనం వహించగా.. ప్రధాని సహా పలువురు ఇప్పుడిప్పుడే స్పందిస్తున్నారు. ఈ క్రమంలోనే ఉపరాష్ట్రపతి పదవి నుంచి వైదొలగడంపై పలు విశ్లేషణలు తెరమీదకు వచ్చాయి.


**నీతీశ్ కుమార్ కోసమే..?**

బిహార్ ముఖ్యమంత్రిగా ఉన్న నీతీశ్ కుమార్‌ను తదుపరి ఉపరాష్ట్రపతిగా చేయాలన్న ఉద్దేశంతోనే ధన్‌ఖడ్ రాజీనామా చేశారనే చర్చ నడుస్తోంది. భాజపా నేతలు చేస్తున్న ప్రకటనలు దీనికి మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. నీతీశ్ ఉపరాష్ట్రపతి కావడంలో తప్పేంటని బిహార్ మంత్రి నీరజ్ కుమార్ సింగ్ వ్యాఖ్యానించారు. నీతీశ్ ఆ పదవిలో ఉంటే రాష్ట్రానికి ఎంతో మంచిదని, అందరూ అదే కోరుకుంటున్నారని మరో భాజపా ఎమ్మెల్యే హరిభూషణ్ ఠాకూర్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ప్రస్తుతం అదే రాష్ట్రానికి చెందిన జేడీయూ నేత హరివంశ్ రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా ఉన్నారు. మరోవైపు నీతీశ్‌కు ఉపరాష్ట్రపతి కావాలని ఉందనే విషయంపై గతంలోనూ ఊహాగానాలు వచ్చాయి. ఇదే విషయంపై అనేక మంది ఆ పార్టీ నేతలు తమను సంప్రదించారని భాజపా మాజీ ఎంపీ, దివంగత నేత సుశీల్ కుమార్ 2022లో పేర్కొన్నారు.

**అవమానంగా భావించారా..?**

వర్షాకాల సమావేశాల తొలిరోజు జరిగిన పరిణామాలు కూడా ధన్‌ఖడ్ రాజీనామా వెనక కారణాలనే వాదన ఉంది. జస్టిస్ యశ్వంత్ వర్మ అభిశంసన కోరుతూ 68 మంది విపక్ష ఎంపీలు సంతకాలు చేసిన నోటీసు తనకు అందిందని, దాన్ని అంగీకరిస్తున్నట్లు ఆయన వెల్లడించడం.. అధికార పార్టీకి మింగుడుపడని విషయంగా మారినట్లు సమాచారం. ఈ అంశానికి సంబంధించి లోక్‌సభలో ప్రభుత్వం తీర్మానం ప్రవేశపెడుతున్న సమయంలోనే రాజ్యసభ ఛైర్మన్ దీన్ని అంగీకరించడం తొందరపాటు చర్యగా అధికార పార్టీ భావించిందనే వాదన ఉంది. సోమవారం సాయంత్రం నిర్వహించిన బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశానికి భాజపా అధ్యక్షుడు జేపీ నడ్డా, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు హాజరుకాకపోవడం ధన్‌ఖడ్‌కు ఆగ్రహం తెప్పించిందని సమాచారం. దీంతో రాజ్యసభ ఛైర్మన్ సభను మంగళవారం మధ్యాహ్నానికి వాయిదా వేశారని తెలుస్తోంది. ఇలా సోమవారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు జరిగిన పరిణామాలపైనా తాజాగా చర్చ నడుస్తోంది. ఈ అంశాలను కాంగ్రెస్ సహా విపక్షాలు ప్రస్తావిస్తున్నాయి.

# నా బ్యాటరీ నేనే మార్చుకుంటా!



రోబోలు రోజు రోజుకూ తెలివిమీరి పోతున్నాయి. అలసట, శ్రమ, కోపతాపాలేవీ లేకుండా రోజంతా పనిచేయగలవు కాబట్టి మనిషి కూడా వాటికి మరిన్ని హంగులు చేరుస్తున్నాడు. ఈ క్రమంలో బ్యాటరీల్లో ఛార్జీలైపోతే తనంతట తానే వాటిని మార్చుకునే సరికొత్త రోబోను సిద్ధం చేసింది.. యూబీటెక్ కంపెనీ! వాకర్ ఎస్2 అని పిలుస్తున్న ఈ హ్యూమనాయిడ్ రోబోలో రెండు బ్యాటరీలుంటాయి. ఒకదాంట్లో ఛార్జ్ అయిపోతోందని తెలిస్తే చాలు.. ఈ రోబో దగ్గరలో ఏర్పాటు చేసిన బ్యాటరీ స్టేషన్‌కు వెళ్లి ఒకదాని తరువాత ఒకటి తీసేసి ఫుల్ ఛార్జ్ ఉన్నవాటిని అమర్చుకుంటుంది. ఒక బ్యాటరీలో ఛార్జ్ అయిపోతోంది అనగా వాకర్ ఎస్2 బ్యాటరీ స్టేషన్‌కు వెళ్లి తన మొండెం భాగాన్ని సరైన పొజిషన్‌లో ఉంచి చేతుల చివరలో ఉన్న టూల్స్ సాయంతో బ్యాటరీని తొలగించుకుంటుంది. స్టేషన్‌లోని బ్యాటరీని బిగించుకుంటుంది. వాకర్ ఎస్2లోని కెమెరాలు బ్యాటరీపై ఉండే పచ్చటి లైట్ ఆధారంగా ఎంత ఛార్జ్ అయ్యిందో తెలుసుకుంటుందట. అచ్చం మనిషిలాగే రెండు కాళ్లపై నడిచే ఈ వాకర్ ఎస్2 సుమారు 5.6 అడుగుల ఎత్తు ఉంటుంది. అత్యవసర పరిస్థితుల్లో దీన్ని ఆఫ్ చేసేందుకు కూడా ఒక బటన్ ఏర్పాటు చేశారు. మరిన్ని వివరాల కోసం ఇంకొంత కాలం వేచి ఉండాల్సిందే. విద్యుత్తుతో నడిచే వాహనమైనా, ఇతరాలైనా పనిచేయాలంటే కరెంటు ప్లగ్‌కు కనెక్ట్ అయినా అయి ఉండాలి. లేదంటే బ్యాటరీలో ఎంతో కొంత ఛార్జ్ ఉండాలి. ఛార్జింగ్ చేసుకునేందుకు కొంత సమయం పడుతుందన్నది మనకు తెలిసిందే. ఇలా కాకుండా సెకన్లలో బ్యాటరీలను మార్చుకునే వాహనాలు కూడా ఇప్పుడు అందుబాటులో ఉన్నాయి. ఈ సౌకర్యాన్ని యూబీటెక్ ఇప్పుడు రోబోలకు అందించిందన్నమాట. ఇట్లాంటి రోబోలున్నాయి అనుకోండి.. ఫ్యాక్టరీల్లో కాఫీ, టీ, లంచ్ బ్రేకుల్లాంటివి అస్సలు ఉండవన్నమాట. అంతేకాదు...బ్యాటరీలు మార్చడానికి మనిషి అవసరమూ ఉండదు. ఫ్యాక్టరీల్లో అక్కడక్కడ బ్యాటరీ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తే సరి. టెస్లా సంస్థకు చెందిన ఆప్టిమస్, టెస్లా బోట్, బోస్టన్ డైనమిక్స్ సిద్ధం చేస్తున్న అట్లాస్, ఫిగర్ ఏఐ రోబోలన్నింటిలో బ్యాటరీలు ఫిక్స్ అయిపోయి ఉంటాయి. ఛార్జ్ అయిపోతే దగ్గరలో ఉండే సాకెట్‌లోకి ప్లగ్ పెట్టి ఛార్జ్ చేసుకోవాలి. ఒక్క అజిలిటీ రోబోటిక్స్ మాత్రమే బ్యాటరీలను మార్చుకునేందుకు అవకాశం కల్పించింది

# ఏఐ హబ్‌గా భారత్

**బెంగళూరు :** ఈ ప్రపంచంలో ఎక్కడైనా సరే ఉత్పత్తికి తగ్గట్టుగా డిమాండ్ ఉంటేనే ఉపాధి లభిస్తుంది. ఉత్పత్తి అధికంగా ఉండే డిమాండ్ తక్కువగా ఉంటే ఉపాధి అవకాశాలు దెబ్బతింటాయి. అలాగే డిమాండ్ అధికంగా ఉండి ఉత్పత్తి తక్కువగా ఉంటే అప్పుడు కూడా ఉపాధి అవకాశాలు ప్రభావితమవుతాయి.. అందువల్లే ఉత్పత్తికి, డిమాండుకు వ్యత్యాసం ఉండకూడదని.. ఇవి రెండు సమాంతరంగా సాగిపోవాలని ఆర్థిక నిపుణులు చెబుతుంటారు. దీనినే ఆర్థిక శాస్త్ర పరిభాషలో క్షిణోపాంత సూత్రం అని పిలుస్తుంటారు. నేటి కాలంలో ఈ సిద్ధాంతాన్ని అనేక దేశాలు పాటిస్తుంటాయి.. కాకపోతే గడిచిన కొంతకాలంగా అన్ని దేశాలు అడ్డగోలు విధానాలను పాటిస్తున్న నేపథ్యంలో డిమాండ్ సప్లై అనే సిద్ధాంతం తడబాటుకు గురవుతోంది. అందువల్లే అన్ని దేశాలు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాయి.ప్రస్తుతం ప్రపంచం కృత్రిమ మేధ వెంట పరుగులు తీస్తోంది. ఓపెన్ ఏఐ అనే కంపెనీ ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. అధిక్రమ క్రమంగా అన్ని రంగాలలో విస్తరించడం మొదలు పెట్టింది. ప్రస్తుతం ఓపెన్ ఏఐ, మెటా, గూగుల్, మైక్రోసాఫ్ట్, ట్విట్టర్ వంటి టాప్ ఐటి కంపెనీలు కృత్రిమ మేధ లో సరికొత్త ప్రయోగాలు చేస్తున్నాయి. ఇవి ఎన్ని రకాలుగా ప్రయోగాలు చేసినప్పటికీ వినియోగం అనేది అంతిమంగా ఉండాలి. వినియోగం అనేది సరైన స్థాయిలో లేనప్పుడు కంపెనీలు తయారు చేసిన సాంకేతిక పరిజ్ఞానానికి అర్థం లేదు. అయితే మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించకపోతే మనుషులు వెనుకబడిపోతారు. ఈ విషయాన్ని గుర్తించి కేంద్రం సమూల సంస్కరణలకు శ్రీకారం చుట్టే దిశగా అడుగులు వేసింది. బహుశా ప్రపంచంలో ఈ స్థాయిలో ఏ ప్రభుత్వం కూడా ఆలోచించలేదు. కృత్రిమ మేధ వినియోగం పెరిగిపోతున్న నేపథ్యంలో.. ఆ సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడే దిశగా కేంద్రం అడుగులు వేస్తోంది. ముఖ్యంగా 10 లక్షల మంది సిటిజన్లకు కృత్రిమ మేధ ఎలా వాడాలో ఉచితంగా శిక్షణ ఇవ్వనుంది. ఇదే విషయాన్ని కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు.. ఈ ప్రకారం వచ్చే కొద్ది రోజుల్లో కృత్రిమ మేధ మార్కెట్లో భారత్ మొదటి స్థానాన్ని ఆక్రమించే అవకాశం ఉంది.కృత్రిమ మేధ లో భారతదేశానికి చెందిన కంపెనీలు కూడా పనిచేస్తున్నాయి.. దిగ్గజ సంస్థలు చేయలేని అద్భుతాలను చేసి చూపిస్తున్నాయి.. ఇప్పటికే వాట్సాప్ లో మన దేశం లో భాషలను మొత్తం అనుసంధానం చేసే విధంగా పుచ్ ఏఐని అర్జిత్ జైన్ అనే వ్యక్తి ప్రవేశపెట్టాడు.. అరవింద్ శ్రీనివాస్ అనే వ్యక్తి ప్రీ ఫ్లెక్సిటీ అనే ఏఐ టెక్నాలజీని రూపొందించాడు. ఇవన్నీ కూడా దిగ్గజ సంస్థల టెక్నాలజీని మించిపోయాయి. ఒక రకంగా ఐ, గూగుల్ ప్లే స్టోర్ లో టాప్ స్థానంలో ఉన్నాయి. ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ మీద ఇప్పుడే ప్రారంభ ప్రయోగాలు జరుగుతున్న నేపథ్యంలో.. ఇందులో భారత ఐటీ నిపుణులు అత్యంత కీలకంగా పనిచేస్తున్నారు. టాప్ కంపెనీలలో పనిచేస్తున్న నిపుణులు మొత్తం భారతదేశానికి చెందినవారే. వారంతా వేలకోట్ల ప్యాకేజీ అదుకుంటున్నారు.. అయితే త్వరలో భారత నిపుణులు కంపెనీలు ఏర్పాటు చేసే అవకాశం లేకపోలేదు. ఒకవేళ ఈ కంపెనీలు గనుక ఏర్పాటు అయితే.. కృత్రిమ మేధ లో సమూల మార్పులు వచ్చే అవకాశం ఉంది. భారతదేశం ప్రస్తుతం ప్రపంచంలో అతిపెద్ద వినియోగదారుల మార్కెట్ గా ఉంది కాబట్టి .. కృత్రిమ మేధకు జనాలను అలవాటు చేయిస్తే.. ఆ కంపెనీలకు తిరుగు ఉండదు.ఉదాహరణకు డిజిటల్ చెల్లింపులను తీసుకుంటే.. ప్రపంచంలో అత్యధికంగా యూపీఐ పేమెంట్లు చేస్తున్న దేశంగా భారత్ నిలిచింది.. జూన్ నెలలో 24.3 లక్షల కోట్ల నగదు లావాదేవీలు జరిగాయి. దీన్ని బట్టి భారత్ డిజిటల్ చెల్లింపుల్లో ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. అయితే ఇక్కడ జనానికి కృత్రిమ మేధను వాడే అలవాటు చేయిస్తే భారత్ నెంబర్ వన్ స్థానంలో నిలుస్తుంది. దాంతోపాటు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయి . దానికి అనుబంధంగా మరిన్ని కంపెనీలు వస్తాయి. అప్పుడు దేశ జిడిపి పెరుగుతుంది.. ఇతర వ్యాపారాలు కూడా ముమ్మరం అవుతాయి. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని కేంద్ర మందిని అశ్విని వైష్ణవ్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

## జులై 23వ తేదీన మణుగూరు సురక్ష బస్టాండ్‌లో సంబరాలు..

**మహా లక్ష్మి పథకం తో మహిళా సాధికారత**

**మరో మైలురాయి దాటిన తెలంగాణ ఆర్టీసీ**

**ఇప్పటి వరకు ఆర్టీసీ లో 200 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం**

**మహిళలు ఉచిత ప్రయాణ విలువ రూ.6700 కోట్లను తెలంగాణ ఆర్టీసీకి ఎప్పటికప్పుడు విడుదల చేస్తున్న ప్రభుత్వం**

**మణుగూరు, జులై 22 తొలిఅడుగు:**



200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం పురస్కరించుకొని రేపు బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా 97 ఆర్టీసీ డిపో లు,341 బస్ స్టేషన్ లలో సంబరాలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. అందులో భాగంగా రేపు ఉదయం 11 గంటలకు మణుగూరు సురక్ష బస్టాండ్ నందు సంబరాలు నిర్వహిస్తున్నామని డిపో మేనేజర్ శ్యాంసుందర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరవుతున్నారని ఆయన శ్వాపురం, మణుగూరు, పినపాక, కరక గూడెం, మండల ప్రజలు, మరియు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు హాజరు కావాల్సిందిగా మణుగూరు ఆర్టీసీ డిపో మేనేజర్ శ్యాంసుందర్ ఒక ప్రకటనలో కోరారు.

## పరిసరాల పరిశుభ్రతతో డెంగ్యూ మలేరియాకు చెక్కు పెట్టవచ్చు

**అసిస్టెంట్ ప్రొఫెసర్ జనగామ హాస్పిటల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి**

**జనగామ,జులై 22 తొలిఅడుగు న్యూస్ దిన పత్రిక**



జనగాం పట్టణంలో ఈరోజు ఒక ప్రకటన లో సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మాచర్ల బిక్షపతి మాట్లాడుతూ జనగామ జిల్లాలో ప్రజలు వర్ష కాలం దృశ్య మరియు మురుగు నీటి ప్రవాహం మొరిల్లు నిండి దోమలు దరిచేరకుండా చూడాలని మన ఇంటి పరిసర ప్రాంతాలలో టైర్లు వాటర్ బాటిల్స్ కొబ్బరి బొండాలు ఖాళీ బీరు సీసాలు పూల కుండీలు వాటర్ నిలవడం వల్ల దోమలు దరిచేరి దోమలు వల్ల మనకు డెంగ్యూ మలేరియా జ్వరం కాళ్ల నొప్పులు చర్మ సంబంధ రోగాలు దరి చేరితే అని కాబట్టి ప్రజలు ఇంటి పరిశుభ్రతంగా ఉంచుకోవాలని తద్వారా డెంగ్యూ మలేరియా నుండి కాపాడుకోవచ్చని తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాలుగా సేవలు అందిస్తుందని ప్రజలు భయపడాల్సిన పనిలేదని మనం ఉన్నచోట ప్రతి ఒక్కరు ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి పరిసరాల పరిశుభ్రత ఉంచుకోవాలని ప్రజలకు ఈ వర్షాకాలం దృశ్య సూచన చేయడం జరిగింది ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యవంతులుగా ఉండాలని కోరారు

## జనగామ అమ్మ ఫౌండేషన్

**జనగామ,జులై 22 తొలిఅడుగు న్యూస్ దిన పత్రిక**



ఎర్రబెల్లి బాబు కరాటే మాస్టర్ మానవత దృక్పథంతో జనగామ బస్టాండ్ ఎదురుగా ఉన్న గుడిసె వాసుల్లో నివసిస్తున్న చిన్నారులకు అరటి పండ్లు పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజు మాట్లాడుతూ రోజు మచ్చుపాడు గ్రామం నుండి కరాటే మాస్టర్ ఎర్రబెల్లి బాబు మానవత దృక్పథం చిన్నపిల్లలకు అరటి పండ్లు పంపిణీ చేసి మానవత్వం చాటుకున్నారని కొనియాడారు ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు గండి నాగరాజు పండుగ నరేష్ బొట్ల సాయి కొయ్యడ రవి తాడూరీ సంతోష్ రాజ్ మద్దెల కార్తీక ఎండి అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు

## కొలుముల దామోదర్ యాదవ్ ఎన్నారై (కెనడా) గారిసౌజన్యంతో కొత్తూరు గ్రామంలో సోలార్ సిసి కెమెరాలు ఏర్పాటు



**తొలి అడుగు న్యూస్ ధర్మారం**

గ్రామ రక్షణకు మూడో కన్ను సీసీ కెమెరా, ధర్మారం పోలీస్ శాఖ సూచన మేరకు పెద్దపల్లి జిల్లా, ధర్మారం మండలం, కోత్తురు లో గ్రామ రక్షణలో భాగంగా గ్రామస్తులు కొలుముల దామోదర్ యాదవ్ (కెనడా) గార్ని ఫోన్ ద్వారా గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరగా వెంటనే స్పందించి 3 సోలార్ సీసీ కెమెరాలను గ్రామాన్ని పంపించిగా అట్టి కెమెరాలను గ్రామస్తులు వివిధ ఏరియాలో బిగించగా, ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ధర్మారం సబ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ గారు సోలార్ సిసి కెమెరాలను ప్రారంభించాడు, ఈ సందర్భంగా ధర్మారం %ంఱ% ప్రవీణ్ కుమార్ గారు మాట్లాడుతూ కొలుముల దామోదర్ యాదవ్ గారు ఒక మంచి ఆలోచనలతో గ్రామాన్ని కాపాలు కాసే మూడో కన్ను సీసీ కెమెరా అలాంటి సీసీ కెమెరా ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని తెలిపారు అనంతరం సోలార్ కెమెరాలు ఏర్పాటు చేసినందుకు గాను ఎన్నారై దామోదర్ యాదవ్ గారి తండ్రి గారిని శాలువాతో సత్కరించారు అనంతరం గ్రామస్తులు ఎస్సై గార్ని సన్మానించారు, ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ సతీష్ తో పాటు గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ నాయకులు పాల్గొన్నారు

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక
UDYAM - TS-25-0027265

## కొత్త రేషన్ కార్డుదారులకు గుడ్‌న్యూస్

-మొదటిపేజీ తరువాయి

నల్గొండ జిల్లావ్యాప్తంగా 3.24 లక్షల మంది అర్హులు ఉండగా, అందులో కేవలం 1.62 మందికి మాత్రమే మహాలక్ష్మి, గృహజ్యోతి పథకాలకు అర్హులుగా ఉన్నారు. మిగతా వారు దరఖాస్తు చేసుకున్నా అమలు కాలేదు. ఎంపీడీవో, కలెక్టరేట్ కార్యాలయాల చుట్టూ తిరిగినా ఫలితం లేకుండా పోయింది. కాగా కొత్తగా రేషన్ కార్డులు స్వీకరించిన వారి నుంచి దరఖాస్తులు తీసుకుంటుండటంతో మరోసారి దరఖాస్తు చేసుకుంటున్నారు. ఇప్పటివరకు నల్లొండ జిల్లాలో గుర్తింపు పొందిన రేషన్? కార్డులు పాతవి 3,24,165, కొత్తగా చేరిన సంఖ్య 23,570. ప్రస్తుతం 'మహాలక్ష్మి' పథకం ద్వారా లబ్ధి పొందుతున్న వారి సంఖ్య 1,62,718గా ఉంది. ''మహాలక్ష్మి పథకానికి సంబంధించి దరఖాస్తులు తీసుకుంటున్నాం. అర్హులు ఎంపీడీవో కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలి. ప్రభుత్వం నుంచి అనుమతులు రాగానే కొత్తగా రేషన్ కార్డులు పొందిన వారికి ఇవి వర్తిస్తాయి. లబ్ధిదారులు ఇకపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.''– శ్రీనివాస్‌రెడ్డి, ఏఎస్‌వో, సూర్యాపేట

**25 నుంచి రేషన్‌కార్డుల పంపిణీ**

ఈ నెల 25 నుంచి వచ్చే నెల 10 వరకు అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. వర్షాలు, ఆరోగ్యం, వ్యవసాయం, ప్రాజెక్టుల్లో నీటి వినియోగం, రేషన్ కార్డులపై కలెక్టర్లతో సీఎం సోమవారం సమీక్ష నిర్వహించారు. యూరియా కొరత లేకున్నప్పటికీ కొందరు రైతులను అయోమయానికి గురి చేస్తున్నారని వెల్లడించారు. వాతావరణ శాఖతో సమన్వయం చేసుకుంటూ 3 గంటల ముందుగానే వర్ష సమాచారం ప్రజలకు అందించాలని సూచించారు. కలెక్టర్లు కచ్చితంగా క్షేత్రస్థాయి పర్యటనలకు వెళ్లాలని సీఎం స్పష్టం చేశారు. అజాగ్రత్తగా ఉంటే ఎంతటి వారినైనా ఉపేక్షించబోమని హెచ్చరించారు. సన్న బియ్యం పంపిణీతో రేషన్ షాపులు, కార్డులకు డిమాండ్ పెరిగిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మనిషికి 6 కిలోల చొప్పున 3 కోట్ల 10 లక్షల మందికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు వివరించారు.

## అంతంతమాత్రంగానే సౌర విద్యుత్తు

-మొదటిపేజీ తరువాయి

వాడుతుండటంతో సౌరపలకల ఏర్పాటుకు వారు ఆసక్తి చూపడం లేదు. వ్యాపార సముదాయాల నిర్వాహకులు, 200 యూనిట్ల కంటే ఎక్కువ విద్యుత్తు వినియోగించేవారు ముందుకొచ్చినా, సిబిల్ స్కోర్ సమస్యగా మారుతోంది.

మూడు కిలోవాట్ల సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటుకు రూ. 1.45లక్షలు ఖర్చయితే అందులో కేంద్రం గరిష్ఠంగా రూ. 78వేలు రాయితీ కల్పిస్తుంది. మిగిలిన మొత్తాన్ని వినియోగదారు చెల్లించాలి. ఇది గ్రామీణ ప్రాంతాల్లో సమస్యగా మారుతోంది.

5వేల జనాభాను ప్రాతిపదికగా తీసుకోవటంతో మండల కేంద్రాలు, పట్టణాలతో పోటీ పడలేమని గ్రామాలు చేతులెత్తేశాయి.

200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, సిబిల్ స్కోర్ వంటి కారణాల వల్ల ఆశించిన స్థాయిలో సౌరపలకలను అమర్చటం లేదని టీజీ రెడ్కో మేనేజర్ అజయ్?కుమార్? తెలిపారు. కొన్ని గ్రామాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. పోటీకాలం ముగిశాక ఎక్కడ ఎన్ని యూనిట్లు ఏర్పాటు చేశారనేది స్పష్టమవుతుందని వివరించారు.

పర్యావరణ కాలుష్యం తగ్గించడానికి : సౌర విద్యుత్తు ఉపయోగించడంలో ఆదర్శంగా నిలిచిన గ్రామాలను కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ఇంటింటికీ సౌర విద్యుత్తును అందుబాటులోకి తీసుకురావడానికి పంచాయతీల మధ్య పోటీ పెటుతోంది. సౌరశక్తిలో ఆదర్శంగా నిలిచిన జిల్లాలోని ఒక గ్రామానికి కోటి రూపాయల నజరానా ప్రకటించింది. పథకానికి జిల్లా స్థాయి కమిటీ సభ్యులు అయిదు వేల జనాభా ఉన్న గ్రామాలను ఎంపిక చేస్తున్నారు. అయితే సౌర విద్యుత్తు వినియోగంలో ఎంపిక చేసిన నగరాలకు నగదు పురస్కారం దక్కనుంది.

పర్యావరణ కాలుష్యం తగ్గించడానికి, అందుబాటులోని వనరులను సద్వినియోగం చేసుకునేలా కేంద్ర ప్రభుత్వ పీఎం కుసుమ్, పీఎం సూర్యఘర్ పథకాల కింద సౌరశక్తి యూనిట్ల ఏర్పాటుకు రాయితీ కల్పిస్తోంది. సౌర విద్యుత్తు వినియోగించడం వల్ల బిల్లులు కూడా తగ్గుతాయి. ఇప్పటికే గృహావరసరాలకు విద్యుత్తు వినియోగం పెరగడంతో చాలా మంది ఇంటి పై కప్పులపై సౌర ఫలకలు ఏర్పాటు చేసుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ఈ క్రమంలో సౌర విద్యుదుత్పత్తిని విస్తరించేందుకు గ్రామాల మధ్య పోటీ పెంచింది. ఎస్‌ఈ సభ్యులుగా ఉన్న కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలో అయిదు వేల జనాభా కలిగిన గ్రామాలను ఎంపిక చేస్తారు.

# రామచందర్‌రావుకు దళిత బహుజనులంటే చిన్నచూపు

-మొదటిపేజీ తరువాయి



అధ్యక్షుడికి బాగా అలవాటని మండిపడ్డారు మల్లు భట్టి విక్రమార్క.

హెచ్‌సీయూ ఘటనలో ఆయన పాత్ర కూడా ఉందని అందరికీ తెలుసునని చెప్పుకొచ్చారు. బీసీ రిజర్వేషన్లు మీరే చెప్పారు మీరే చేయాలని అనడం ఏంటని ప్రశ్నించారు. బీజేపీలో తీర్మానం చేయాలని తాము అడగటం లేదని.. కేంద్రప్రభుత్వం చేయాలని మాత్రమే తాము కోరుతున్నామని.. ఆయనకు ఈ విషయం సరిగా అర్థం కానట్లు ఉందని చెప్పుకొచ్చారు. తెలంగాణ కులగణన, రిజర్వేషన్లు దేశానికి దశ దిశ చూపుతాయని ఉద్ఘాటించారు. బీసీ సర్వే మొదలు పెట్టినప్పుడు కొంతమంది అవసరం లేదన్నారని.. ఇప్పుడు దేశవ్యాప్తంగా కులగణన సర్వే నిదర్శనంగా నిలిచిందని నొక్కిచెప్పారు మల్లు భట్టి విక్రమార్క.

గతంలో కుల గణన అవసరం లేదని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పార్లమెంట్‌లో చెప్పారని గుర్తుచేశారు. తెలంగాణలో సర్వే జరిగాక దేశవ్యాప్తంగా జరపాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలంగాణ సర్వేను సమర్థించారని ఉద్ఘాటించారు. తెలంగాణ బిల్లుపై గత కొన్ని రోజులుగా కేంద్ర హోం శాఖలో చర్చలో ఉందని తెలిపారు. బీసీ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదం పొందేలా తాము మద్దతు కూడపెడుతున్నామని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ఎంపీలు, ఇండియా కూటమి సభ్యులను కలిసి మద్దతు అడగబోతున్నామని పేర్కొన్నారు మల్లు భట్టి విక్రమార్క. లోక్‌సభ, రాజ్యసభలో అందరినీ కలిసి మద్దతు అడుగుతామని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీకి బృందంగా వెళ్తున్నామని వెల్లడించారు. బీసీ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం కోసం ఎంపీలను కలిసి మద్దతు కోరుతామని చెప్పుకొచ్చారు. ఇండియా కూటమి, అధికార బీజేపీ ఎంపీలను సైతం కలిసి మద్దతు కోరుతామని అన్నారు. తమకు నమ్మకం ఉందని.. బీసీ బిల్లు ఆమోదం పొందుతుందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

**బీసీ రిజర్వేషన్లపై న్యాయపరమైన సమస్యలు ఎదుర్కోవడానికి సిద్ధం**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై న్యాయపరమైన సమస్యలు వస్తే ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సచివాలయంలో మీడియాతో ఆయన మాట్లాడారు. కులగణన సర్వే ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. "కులగణన అవసరం లేదని భాజపా మొదట మాట్లాడింది. తెలంగాణ ప్రభుత్వం, రాహుల్ గాంధీ ఒత్తిడితో జనగణనలో కులగణన చేరుస్తామని ప్రధాని మోదీ ప్రకటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంది. ఈ బిల్లుకు పార్లమెంట్‌లో అన్ని పార్టీల మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తాం. కులగణనను క్యాబినెట్‌లో, శాసనసభలో ప్రవేశపెట్టి ఆమోదించాం. అసెంబ్లీలో మద్దతు తెలిపిన పార్టీలు పార్లమెంట్‌లోనూ మద్దతు తెలపాలి. ఆర్డినెన్స్ గవర్నర్ ఆమోదం పొందగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ముందుకెళ్తాం. రాష్ట్ర భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావుకు బీసీలంటే చిన్నచూపు ఉన్నట్లుంది. ఆయన పంపిన లీగల్ నోటీసులకు ఎలా సమాధానం చెప్పాలో నాకు తెలుసు. భారత రాష్ట్ర సమితి ప్రజలను మభ్యపెట్టింది. అందరూ అలాగే చేస్తారని ఆ పార్టీ నేతలు అనుకుంటున్నారేమో. కులగణన సర్వేను చాలా పకడ్బందీగా, పారదర్శకంగా చేపట్టాం. అందుకే తెలంగాణను చూసి కేంద్రం కూడా కులగణనను ప్రకటించింది"అని భట్టి అన్నారు.

# ఈటెల వర్సెస్ బండి లైట్ తీసుకున్న అధిష్టానం

**హైదరాబాద్ :** తెలంగాణ బీజేపీ లో ఇద్దరు నేతల మధ్య పోరు పార్టీలో ప్రకంపనాలు సృష్టిస్తున్నాయి. కానీ ఈ విషయంలో ఇప్పటికీ పార్టీలో పెద్దలు మాత్రం మౌనం వహిస్తున్నారు. అందుకు కారణాలు ఏమీ ఉంటాయోనని రాజకీయ విశ్లేషకులు తర్జన భర్జన పడుతున్నారు. భారతీయ జనతా పార్టీ కి ఒక స్పష్టమైన వ్యూహం ఉంటుంది. బలమైన అధిష్టానం, కోర్ కమిటీ ఆ పార్టీని ముందుకు నడిపిస్తుంది. అధిష్టానం ఏ విధమైన నిర్ణయం తీసుకున్న కట్టుబడి ఉండే కట్టప్పలకే ఎక్కువ ప్రాధాన్యత ఉంటుంది. పార్టీ అధిష్టానానికి తలొగ్గి నడిచే వారికి, వారి సూచనలు పాటిస్తూ, వారు అనుసరించే వ్యూహంలో భాగంగా తీసుకునే కఠినమైన నిర్ణయాలకు అనుగుణంగా వ్యవహరించాల్సి ఉంటుంది. అలాంటి వారికి ఏ సందర్భంలో ఏ అవకాశం, పదవి ఇవ్వాలని నిర్ణయాలు ఉంటాయి. అవి అర్థం చేసుకొని పార్టీలో నిలదొక్కుకుని నడిచే వారికి మాత్రం సమయం, సందర్భం బట్టి అవకాశం కల్పిస్తారు. వాటిని చక్కగా ఉపయోగించుకునే వారు ఆ పార్టీలో ఉన్నత స్థానానికి ఎదుగుతారనేది నిర్వివాదాంశం.ఒక సామాన్య కార్యకర్త ఏబీవీపీలో పనిచేసి కరీంనగర్ కార్పొరేటర్ గా ఉన్న బండి సంజయ్ కుమార్ ను అధిష్టానం ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వడం, పరాజయం పాలైన ఆయనకు వెంటనే ఎంపీ గా మరో అవకాశం కల్పించి గెలిపించుకున్నారు. 2023 ఎన్నికలకు ముందు రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తొలగించిన అధిష్టానం నిర్ణయాన్ని దిక్కరించలేదు. కనీసం ఆ నిర్ణయంపై పల్లెత్తు మాట కూడా మాట్లాడలేదు. అదే ఆయన్ను ఆ ఎన్నికలో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఓడినా, రెండోసారి ఎంపీ గా పోటీ చేసి గెలిచిన తరువాత కేంద్ర మంత్రిగా నియమించింది. పార్టీ ఒక కార్యకర్తను నాయకునిగా ఎలా తీర్చిదిద్దుతుందో బండి రాజకీయ ప్రస్తానం చూస్తే అవగతమౌతుంది.ఏడుసార్లు బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా హుజులారాబాద్ నుంచి ఎన్నికైన ఈటల తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ కు కుడిభుజంగా నడిచి పార్టీని ఆదుకున్న నాయకుడిగా పేరుతెచ్చుకున్నారు. 2014 లో మొదటిసారి రాష్ట్ర కేబినెట్ లో నెంబర్ 2 స్థానంలో ఉన్న ఆయన్ను రెండోసారి ఎన్నికల అనంతరం పొమ్మనలేక పొగపెట్టారు. ముక్కుసూటిగా వ్యవహరించే ఈటల పార్టీలో జరిగే పరిణామాలపై స్పష్టంగా తన అభిప్రాయాలను వ్యక్తం చేయడం ఒక వర్గానికి కంటగింపయ్యారు. కేటీఆర్ ను సీఎం చేయాలనే విషయంలో ఈటల ఒక టీవీ చానెల్ కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో తన అభిప్రాయాన్ని కుండ బద్దలు కొట్టేశాడు. అదే ఆయనను పార్టీ నుంచి పంపించేందుకు కారణమని పార్టీ శ్రేణులు అభిప్రాయపడ్డారు. కానీ పార్టీ నుంచి బయటికొచ్చిన ఆయన కాంగ్రెస్ లో చేరుతాడని ఊహించారు. కమ్యూనిస్టు భావజాలం గల ఈటల బీజేపీ లో చేరడం, ఆ పార్టీలో ఆశ్చర్యానికి గురిచేశాయి. తదుపరి జరిగిన ఉప ఎన్నికల్లో విజయం సాధించి తన సత్తా చాటుకున్నాడు. ఆ సమయంలో తన వెంట నడిచే అనుచరగణం పూర్తిగా బీజేపీలో చేరడంతో హుజురాబాద్ పరిధిలోని మండలాల్లో బీజేపీకి బలమైన నాయకత్వంతో ముందుకు నడిచింది. కానీ అక్కడ ఇదివరకే పార్టీలో కొనసాగుతున్న సీనియర్ నాయకులకు, ఈటల తో చేరిన నాయకులకు మధ్య మాత్రం సయోధ్య కొరవడింది. దాని ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై ప్రత్యక్షంగా పడింది. రెండు ప్రాంతాల్లో పోటీ చేసి ఓడిన ఈటల తన ఓటమికి కారణాలను తెలుసుకునే సమయంలోనే మల్కాజ్ గిరి ఎన్నికలలో ఎంపీగా పోటీచేసి గెలుపొందారు. కానీ తన రాజకీయ ప్రస్థానానికి వేదికగా నిలిచిన హుజురాబాద్ లో అనుచరులు ఎదుర్కొంటున్న సమస్యలు వారు నేరుగా వచ్చి తెలిపేవరకు తెలుసుకునే ప్రయత్నం చేయలేదు. పార్టీ వ్యవహారాల్లో తలమునకలై ఉన్న సమయంలో సొంత నియోజకవర్గంలో విపరీత పరిణామాలు చోటుచేసుకున్నాయి. పార్టీ అధ్యక్ష పదవి కోసం పోటీలో ముందున్న ఈటల ను కాదని రాంచందర్ రావు ను ఎంపిక చేయడం వెనుక కథ ఏదైనా కుట్ర కోణం దాగుందని భావించారు. ఒకవైపు సొంత నియోజకవర్గంలో తనకు వ్యతిరేకంగా ఒక ప్రచారం జరగడం, మరోవైపు తాను అనుకున్న స్థాయిలో పార్టీ గుర్తించినట్లు ఈటల భావించడంతోనే పరోక్షంగా ఒక నాయకుడిని ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టించాయి. ఆ మాటలు కేంద్ర మంత్రి బండిని ఉద్దేశించి అన్నారని జరిగిన ప్రచారంతో, ఈ విషయంలో ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దని బండి తన అనుచర గణానికి చెప్పినట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయంలో ఈటల ఆ స్థాయిలో వ్యాఖ్యలు చేయడంపై కూడా అధిష్టానం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ వ్యవహా రాలను బహిరంగంగా ప్రస్తావించడం బీజేపీ సీరియస్ గా తీసుకుంటుంది. పార్టీలో ఎన్ని వర్గాలున్నా, బయటికి మాత్రం అందరూ సమష్టి గా ముందుకు వెళ్లాలని, ఏ మన స్పర్థలు ఉన్నా అంతర్గతంగా చర్చించుకొని పరిష్కరిం చుకోవాలని పార్టీ సూచిస్తుంది. అయితే వీరిద్దరి ఎపిసోడ్ ను పార్టీ ఏవిధంగా చూస్తుందో, వారు నిర్ణయం తరువాతే తెలుస్తోంది.

## బీసీలను మోసం చేయడమే కాంగ్రెస్ అసలు వైఖరి

-మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ పార్టీ అభిప్రాయపడింది. కులగణన నుండి ప్రారంభించి, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువస్తున్న ఆర్డినెన్స్ వరకు అన్ని స్థాయిల్లోనూ బీసీలను మోసం చేయడమే కాంగ్రెస్ అసలైన లక్ష్యంగా ఉందని విమర్శించింది. బోనాల పండుగ సందర్భంగా మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఇంట్లో అందుబాటులో ఉన్న బీసీ ప్రజాప్రతినిధులతో జరిగిన సమావేశంలో బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ద్రోహ పూరిత కార్యక్రమాలపైన కేటీఆర్ విస్తృతంగా చర్చించారు. కాంగ్రెస్ పార్టీ కేవలం బీసీలను మోసం చేయాలన్న దురుద్దేశంతోనే స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల కల్పన అంశంలో, ప్రతి సందర్భంలో చిత్తశుద్ధి లేకుండా వ్యవహరించిందని బీసీ నేతలు ఈ సమావేశంలో అభిప్రాయపడ్డారు. తాము తీసుకువచ్చిన చట్టం ఆమోదం పొందదని తెలిసినా, మరోసారి ఆర్డినెన్స్ పేరుతో కొత్త నాటకానికి కాంగ్రెస్ ప్రభుత్వం పాల్పడుతోందని వారు పేర్కొన్నారు. కులగణన జీవో నుండి గణన ప్రక్రియ వరకు బీసీల సంఖ్యను తగ్గించి చూపడంలో కాంగ్రెస్ దురుద్దేశం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. బీసీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ ఇచ్చిన ఒక్క హామీని కూడా అమలు చేయకుండా బీసీలకు తీవ్రమైన అన్యాయం చేస్తుందన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలన్న అంశంలో కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి చిత్తశుద్ధి లేకుండా వ్యవహరించిందన్నారు. తాము చేపట్టిన ప్రతీ ప్రక్రియలో ఉన్న లోపాలు, లొసుగులు ముందే తెలిసినా, బీసీలను మోసం చేయాలన్న దురాలోచనతో ఇప్పుడు కోర్టుల పేరుతో, చట్టపరమైన నిబంధనలు చూపిస్తూ తప్పించుకోవడానికి కాంగ్రెస్ రంగం సిద్ధం చేస్తున్నదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన కులగణన మరింత శాస్త్రీయంగా జరగాలని చెప్పే కాంగ్రెస్ పార్టీ.. అత్యంత లోపభూయిష్టంగా దురుద్దేశపూర్వకంగా నిర్వహించిన కులగణన సర్వేను జాతీయ రోల్ మోడల్‌గా చెప్పడం ద్వారా తెలంగాణ ప్రజలను మోసం చేయడమే కాకుండా, జాతీయ వేదికలపై అబద్ధాలు చెబుతున్నదని నేతలు మండిపడ్డారు. ఒకవైపు 42 శాతం రిజర్వేషన్ల అంశంలో బీసీలను మోసం చేస్తూనే.. బీసీ డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా కాంగ్రెస్ సర్కారు అమలు చేయకుండా బీసీలను మభ్యపెడుతుందని బీసీ నేతలు అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా, గత బీఆర్ఎస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల కోసం ప్రారంభించిన పథకాలను రద్దు చేసి కొత్త పథకాలు ప్రారంభించకపోవడం ముమ్మాటికీ కాంగ్రెస్ పార్టీ వారికి చేస్తున్న ద్రోహమే అన్నారు.

## వందేభారత్ రైళ్లకు అదనపు స్టాపేజీల గడువు పొడిగింపు

**హైదరాబాద్ సిటీ:** సికింద్రాబాద్– విశాఖపట్నం మధ్య నడుస్తున్న వందేభారత్ రైళ్లకు అదనపు స్టాపేజీల సదుపాయాన్ని మరో ఆరునెలల పాటు పొడిగిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం మధ్య నడిచే 20707/20708 వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు ఫిబ్రవరిలో ప్రారంభించిన అదనపు స్టాపేజీ (ఏలూరు) సదుపాయం ఆగస్టులో ముగియనుందని సీపీఆర్‌వో శ్రీధర్ తెలిపారు.

దీంతో ఆగస్టు 25నుంచి ఏలూరులో, 20833/20834 వందేభారత్ ఎక్స్‌ప్రెస్?లకు ఆగస్టు 2నుంచి సామర్లకోట లో అదనపు స్టాపేజీలు మరో ఆరునెలల పాటు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు.

## పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ అపూర్వ ప్రగతి సాధించింది

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణ సాధించిన విజయాన్ని నిన్న పార్లమెంటులో ఆర్థిక శాఖ మంత్రి కూడా నిర్ధారించారని స్పష్టం చేశారు. తలసరి ఆదాయంలో తెలంగాణ దేశంలోని ప్రధాన రాష్ట్రాలలో మూడో స్థానంలో నిలిచిందని ఆర్థిక మంత్రి తెలిపారని హరీశ్‌రావు అన్నారు. ఇది ప్రజల జీవన ప్రమాణాలు, వినియోగ శక్తి పెరుగుదలకు స్పష్టమైన సూచికగా నిలుస్తుందని తెలిపారు. తెలంగాణ ఈ వృద్ధి సాధించేందుకు కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రధాన కారణాలు అని పేర్కొన్నారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతు బంధు, రైతు బీమా, ఇరిగేషన్ ప్రాజెక్టులు, ఐటీ, ఇండస్ట్రీ పాలసీలు, గ్రామీణ అభివృద్ధి, పట్టణ అభివృద్ధి, ఉద్యోగ కల్పన వంటి అనేక కార్యక్రమాల వల్లే ఈ ఆర్థిక స్థిరత్వం సాధ్యమైందని వివరించారు. ఇది బీఆర్ఎస్ పార్టీకి, కేసీఆర్‌కు ఉన్న విజనరీ పాలనకు నిదర్శనమని అన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్ర ప్రగతి ప్రస్థానానికి ఇది మరో సాక్ష్యమని చెప్పారు.

## రాష్ట్రం నుంచి ఎన్నికైన భాజపా ఎంపీలు రాజీనామా చేయాలి

**హైదరాబాద్:** బీసీలకు 42శాతం రిజర్వేషన్ల పెంపు సాధ్యమేనని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావుపై ఆగ్రహం వ్యక్తం చేశారు."రామచందర్‌రావు మరోసారి తన నిజస్వరూపం బయట పెట్టుకున్నారు. బీసీల రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చడం అసాధ్యం అంటున్నారు. పొరుగు రాష్ట్రం తమిళనాడులో రిజర్వేషన్లు పెంచారు. రాష్ట్రం నుంచి ఎన్నికైన భాజపా ఎంపీలు రాజీనామా చేయాలి. ఎంపీలు రాజీనామా చేస్తే బీసీ రిజర్వేషన్లు ఎందుకు అమలుకావో చూస్తాం. బీసీ రిజర్వేషన్ల పెంపుపై కేంద్రం వెంటనే నిర్ణయం తీసుకోవాలి. బీసీ వర్గాలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోం" అని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## నగర వ్యాప్తంగా భారీ వర్షం..



-మొదటిపేజీ తరువాయి

ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పడకుండా, భద్రతా కారణాల దృష్ట్యా ఐటీ ఉద్యోగులు సాధ్యమైనంత వరకు ఇంటి నుంచే పని చేయాలని పోలీసులు సూచించారు. మరోవైపు.. హైదరాబాద్‌కు ఎల్లో అలర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ. ఇవాళ, రేపు భారీ వర్షాలు కురుస్తాయని చెప్పారు. ఆకాశం మేఘావృతమై తేలికపాటి నుంచి మోస్తరు వర్షం లేదా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతుందని చెప్పారు. అంతేకాదు.. నగరంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన తీవ్రమైన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

**ప్రభుత్వం అలర్ట్..**

భారీ వర్ష సూచన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం, జీహెచ్ఎంసీ, పోలీసులు, ఎస్‌డీఆర్ఎఫ్, హైడ్రా అధికారులు అలర్ట్ అయ్యారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. అదే సమయంలో రోడ్లపై నీళ్లు నిలవకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకునేలా ప్లాన్ చేస్తున్నారు. ప్రజలు ఇబ్బందులకు గురవకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఏవైనా సమస్యలుంటే.. జీహెచ్ఎంసీ హెల్ప్‌లైన్ నెంబర్లకు ఫోన్ చేయాలని ప్రజలకు అధికారులు సూచిస్తున్నారు.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక
UDYAM - TS-25-0027265

# సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి కృషి

**అభివృద్ధి పై హరీష్ రావు అబద్దాలు ప్రచారం**
**కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి**
**డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్**

చిన్న కోదూరు తొలి అడుగు న్యూస్ :

సిద్ది పేట నియోజకవర్గ అధివృద్దికి సీఎం రేవంత్ రెడ్డి నిధులు ఇవ్వడం లేదని సిద్దిపేట హరీష్ రావు చేసిన వాక్యాలను కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా కండిస్తున్నామని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ అన్నారు.ఈ సందర్బంగా మంగళవారం నాడు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సిద్దిపేట అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికే కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసి గ్రామాల అభివృద్ధికి కృషిచేస్తున్నార న్నారు .రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గలవలె సిద్దిపేటకు కూడా నిధులు ఇస్తున్నారన్నారు.హరీష్ రావు నోరు తెరిస్తే అబద్దాలు మాట్లాడుతూ కాలమెల్లదీస్తున్నారని మండిపడ్డారు. సిద్దిపేటకు నిధులు రావడం లేదని ,సీఎం అభివృద్ధికి సహకరించడం లేదని చెప్పడం



సిగ్గుచేటు అన్నారు .ఇప్పటి వరకు సిద్దిపేట అభివృద్ధికోసం ఎన్నిసార్లు సీఎం ను కలిశావో చెప్పాలన్నారు .అభివృద్ధికి నిధులు కావాలని కోరిందే లేదన్నారు .హరీష్ రావు 10 సంవత్సరాలు మంత్రిగా ఉండి సిద్దిపేట అభివృద్ధిని గాలికొదిలేశారన్నారు.వర్షం పడితే సిద్దిపేట రోడ్లు వాగులను తలపిస్తున్నాయన్నారు. స్థానిక సిద్దిపేటలో చాలాకాలనీలలో సీసీ రోడ్లు,మురి కికాలువలు లేక ప్రజలు ఇబ్బందిపడుతున్నారన్నారు . గతంలో కేంద్ర ప్రభుత్వం నుండి కోట్ల రూపాయలు వచ్చిన వాటిని సరైన విదంగా వాడుకోక , డ్రైనేజీ వ్యవస్థ నిర్మించలేక వర్షం పడితే నీరు రోడ్డుమీదకు వచ్చి ప్రజలకు నానాఇబ్బందులు గురవుతున్నారన్నారు.హరీష్ రావు ఇప్పటికైనా రాజకీయ ప్రయోజనాలకు కాకుండా నియోజకవర్గ అభివృద్ధిమీద ధ్యాసపెట్టలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని ,ప్రతిపేదవాడికి ప్రభుత్వపథకాలు అందేవిదంగా సీఎం రేవంత్ రెడ్డి ,ఇతర మంత్రులు కృషిచేస్తున్నారన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సబ్బండ వర్గాల అభివృద్ధి సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బత్తిని గణేష్,ఎఫ్ ఎస్ సి ఎస్ డైరెక్టర్ రెడ్డి మహేందర్ రెడ్డి ,మండల్ ఎస్సి సెల్ కన్వీనర్ మాంకాళి మల్లేశం ,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి పిల్లి బాబు ,మందపల్లి సంపత్ ,కోడెల నాగరాజు ,ఒగ్గు కిషన్ తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనుల అవతకలపై విచారణ జరిపించండి

**నాణ్యత ప్రమాణాలను పాటించని**
**కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలి**
**మున్సిపల్ కమిషనర్ కు మాజీ జెడ్పీటిసి**
**పాల్వంచ దుర్గా వినతి**

మణుగూరు, జులై 22 తొలిఅడుగు:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని కట్టవాగు, మెట్టవాగు, కోడిపుంజుల వాగు పూడికతీత పనులలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలను పట్టించుకోకుండా హడావుడిగా పనులు చేసి చేతులు దులుపుకొని, ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారని, ఆదివాసి సంఘం రాష్ట్ర నాయకురాలు మాజీ జెడ్పీటిసి పాల్వంచ దుర్గా మండిపడ్డారు. వాగు పనులలో నాణ్యత ప్రమాణాలను పాటించని కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలని, ప్రజాధనాన్ని కాపాడాలని కోరుతూ ఆమె మంగళవారం మున్సిపల్ కమిషనర్ ప్రసాద్కు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం దుర్గా మాట్లాడు తూ ఏజెన్సీ నియోజకవర్గ కేంద్రమైన మణుగూరు పట్టణంలో ప్రభుత్వం కోట్లాది రూపాయలను అభివృద్ధి



పనులకు కేటాయిస్తే, అభివృద్ధి నేడు కొందరు కాంట్రాక్టులకు వరంగా మారిందని ఆరోపించారు. కనీసం నామినేషన్ పద్ధతి ప్రకారం కాకుండా అధికారపార్టీకి చెందిన అనుచరులకే కాంట్రాక్ట్ పనులు తగ్గటం ఇక్కడ పరిపాటిగా మారిందన్నారు. ఎలా పనులను కేటాయిస్తారని ఆమె ప్రశ్నించారు. ఓవైపు సింగరేణి సేఫ్ నిధులతో చేపట్టిన పనులలో కూడా బినామీలు పెత్తనం చెలాయిస్తున్నారని, ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట్లాది రూపాయల ప్రభుత్వధనాన్ని కొల్లగొట్టేందుకు కాంట్రాక్టుల పేరిట కొందరు పనులను దక్కించుకొని బిల్లులను పొందారని, నాసిరకం పనులతో ప్రతి సంవత్సరం ప్రజలకు వరద ముంపు కష్టాలు తప్పడం లేదన్నారు. మరోవైపు సిసి రోడ్లు పనులలో కూడా ఓ కాంట్రాక్టర్ ధన దాహం దాగిఉందని ధ్వజమెత్తారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన ప్రజల కష్టాలను పట్టించుకోకుండా, మండలంలో ఓ బినామీ వివిధ పేర్లతో సీసీ రోడ్లు, అంగన్వాడి కేంద్రాలు, స్కూల్ బిల్డింగ్ పనులు దక్కించుకొని చక్రంతిప్పుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ బినామీ కాంట్రాక్టర్ పనులపై ఐటీడీఏ పిఓ, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారులకు ఫిర్యాదు చేస్తానని తెలిపారు. వాగు పనులలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం తో కనీసం వరదనీరు పారని పరిస్థితి నెలకొందని, నిన్న కురిసిన కొద్దిపాటి వర్షానికే ప్రధాన రహదారులు జలమయ్యాయని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు తగుచర్యలు తీసుకొని ప్రజలకు న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశారు. లేనిచో గిరిజన ప్రజలను కూడగట్టి ప్రభుత్వ కార్యాలయం ముట్టడిస్తామని హామీ హెచ్చరించారు.

# దేశంలోఆదర్శ ముఖ్యమంత్రి అచ్యుతా నందన్

**సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి**

జనగామ,జులై 22 తొలిఅడుగు న్యూస్ దిన పత్రిక

జనగామ సిపిఎం కేరళ మాజీ ముఖ్యమంత్రి సిపిఎం పొలిటి బ్యూరో మాజీ సభ్యులు కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కేరళ అభివృద్ధి ప్రదాత ఆదర్శ కమ్యూనిస్టు అభివృద్ధి ప్రదాత నిడారంబరుడు నిస్వార్థ మాజీ ముఖ్యమంత్రి కామ్రేడ్ అమరజీవి అచ్యుతానందన్ సోమవారం రోజున మరణించడం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం రోజున జనగామ జిల్లా కార్యాలయంలో పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షతన సంతాప సభ ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా అచ్యుతా నందన్ చిత్రపటానికి జిల్లా కార్యదర్శి కనుక రెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది అనంతరం కనకా రెడ్డి మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు అన్ని వర్గాల ప్రజల సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించి భూస్వాములు దోపిడిదారులు చేస్తున్న దోపిడి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి పోరాటాలు నిర్వహించి ప్రజల పక్షాన నిలబడిన నాయకుడు కామ్రేడ్ అచ్యుతానందన్ కేరళ



రాష్ట్రంలో కమ్యూనిస్టు పార్టీ సిపిఎం బలోపేతం చేసే కృషిలో ముఖ్యమైన పాత్ర పోషించడమే కాకుండా దేశంలో మొట్టమొదటిసారిగా కేరళ రాష్ట్రంలో కాంగ్రెస్ ఇతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో కీలకపాత్ర పోషించడంతోపాటు కేరళ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దే దాంట్లో అచ్యుతా నందన్ ముఖ్య భూమిక పోషించడం జరిగింది . రాష్ట్రంలో భూసంస్కరణ అమలు చేసి దేశానికే ఆదర్శంగా కేరళ రాష్ట్రం నిలబడిందన్నారు. దేశంలో సామ్రాజ్యవాదుల దోపిడికి వ్యతిరేకంగా పెట్టుబడుదారులు చేస్తున్న ఆగడాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తూ రేలా ప్రజలకు దేశ ప్రజలకు రక్షణగా నిలబడడం జరిగిందన్నారు దేశంలో కమ్యూనిస్టు పార్టీ సిపిఎం ఎర్రజెండా ముందుకు పోవడానికి కేంద్ర కమిటీ లో పొలిటి బ్యూరో సభ్యునిగా ఉండి పార్టీ అభివృద్ధికి కృషి చేశారన్నారు . దేశంలో అసమానతలు లేని సోషలిస్టు వ్యవస్థ కోసం ప్రజల్ని చైతన్యవంతం చేయడంలో కృషి ఉందన్నారు. దోపిడి ప్రభుత్వానికి ఈ దేశంలో ప్రత్యామ్నాయం సోషలిజమే నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస విడిచే వరకు పోరాడిన గొప్ప నాయకుడని అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సాంబ రాజ్ యాదగిరి జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి సుంచు విజేందర్ బోడ నరేందర్ ఎండి అజారుద్దీన్ పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం బూడిది ప్రశాంత్ శాఖ కార్యదర్శిలు లింగాల సుగుణ కొండ వరలక్ష్మి బండ సౌందర్య ఎండి మై వెల్లి ఎండి మున్నీర్ కచ గల వెంకటేష్ మాదాసి సుధాకర్ ఉపేందర్ గట్టయ్య నాగరాజు మల్లేష్ రాజ్ సత్తయ్య మల్లేష్ బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వైరల్ వయ్యారి సాంగ్ డాన్స్ కొరియోగ్రఫీ చేసిన

# కుర్రాడు మన మణుగూరు కుర్రాడే

తొలిఅడుగు స్పెషల్ స్టోరీ

గాలిజనర్ధన్ రెడ్డి కుమారుడు హీరోగా శ్రీలీల హీరోయిన్ గా నటించిన జూనియర్ సినిమాలో దేవిశ్రీ కంపోజ్ చేసిన పాటకు రేవంత్ కొరియోగ్రఫీ చేశారు. వయ్యారి సాంగ్ తో ఆదరకొడుతున్న రేవంత్ కొరియోగ్రఫీ స్టెప్పులు. రేవంత్ కొరియోగ్రఫీ చేసిన పాటకు సామజిక మాధ్యమాలో అంత రేవంత్ గురించే చర్చించుకుంటున్నారు. పెద్ద పెద్ద హీరోలు సైతం రేవంత్ కు ప్రశంసలు కురిపిస్తున్నారు. మన మణుగూరు కుర్రాడికి ఇంత గొప్ప అవకాశం రావడం నిజంగా మనకు మన మణుగూరుకి గర్వకారణం "వైరల్ వయ్యారి"కి నాట్యం చేసిన మన మణుగూరు యువకుడు రేవంత్ కీర్తికిరీటం. తెలుగు సినీ ప్రపంచాన్ని ప్రస్తుతం ఊపేస్తున్న పాట ఏదైనా ఉందంటే, అది "వైరల్ వయ్యారి" అనే జూనియర్ మూవీలోని విపరీతంగా వైరల్ అవుతున్న పాటే. గాలిజనార్ధన్ రెడ్డి కుమారుడు హీరోగా, టాలెంటెడ్ శ్రీలీల హీరోయిన్గా నటించిన ఈ చిత్రంలోని పాటకు సంగీత దర్శకుడు దేవీశ్రీ ప్రసాద్ శ్రావ్యమైన బాణీ అందించగా, పాటను డాన్స్ ద్వారా ప్రాణం పెట్టినవాడు మన మణుగూరు యువకుడు రేవంత్. ఈ పాటకు రేవంత్ అందించిన డాన్స్ కొరియోగ్రఫీ దేశానికే కాదు, ప్రపంచానికి అబ్బురాన్ని కలిగిస్తోంది. నేటి సామాజిక మాధ్యమాల్లో చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అందరూ ఆ డాన్స్ స్టెప్పులు అనుకరిస్తున్నారు. ట్విట్టర్ నుంచి ఇన్స్టాగ్రామ్ వరకు ప్రతి ప్లాట్ఫామ్లోనూ ట్రెండ్ అవుతోంది. రేవంత్ స్టెప్పుల ఆధారంగా ఈ పాటకు ఊహించని స్థాయిలో క్రేజ్ పెరిగింది. టాలీవుడ్ ప్రముఖులు, స్టార్ హీరోలు సైతం అతని ప్రతిభను గుర్తించి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నారు. కొరియోగ్రఫీకి కొత్త నిర్వచనాన్ని ఇచ్చిన యువకుడిగా అతన్ని అభివర్ణిస్తున్నారు. రేవంత్ ఇంతటి గొప్ప అవకాశాన్ని తన అంకిత భావంతో, శ్రమతో, కళాప్రతిభతో దక్కించుకున్నాడు. చిన్న పట్టణం మణుగూరు నుండి వచ్చిన ఈ యవకుడి ప్రయాణం ఎంతో మందికి ప్రేరణగా నిలుస్తోంది. ఈ సందర్భంగా మనం గర్వంగా చెప్పుకోవచ్చు %-% మణుగూరుకు ఒక ప్రముఖ కొరియోగ్రాఫర్ రూపంలో రేవంత్ రూపంలో ప్రపంచానికి తెలియజేసే ఓ యువ కొరియోగ్రాఫర్ లభించాడు. ఇది మనకెంతొ గర్వకారణం.





## భారతదేశ ఎర్ర సూర్యుడికి ఎర్ర ఎర్ర దండాలు

**కమ్యూనిస్టు యోధుడు విఎస్ అచ్యుతానందన్ కు విప్లవ జోహార్లు**
**సంతాప సమావేశంలో జిల్లా నాయకులు**

మణుగూరు, జులై 22 తొలిఅడుగు:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం భారతదేశ శ్రామిక ప్రజలు ఎర్ర సూర్యునిగా పిలుచుకునే వి ఎస్ అచ్యుతానందన్ కు మణుగూరు పారిశ్రామిక ప్రజలు ఎర్ర దండాలతో నివాళులర్పించారు అలుపెరగని కమ్యూనిస్టు యోధుడు మచ్చలేని మహానేత వి ఎస్ అచ్చుతానందనకు విప్లవ జోహార్లు అర్పించారు మంగళవారం స్థానిక శ్రామిక భవనంలో విఎస్ అచ్యుతానందన్ సంతాప సభ దామల్ల వెంకన్న అధ్యక్షతన జరిగింది సిపిఎం సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు పూలమాల వేశారు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గద్దల శ్రీనివాస్ రావు పూలతో నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ దేశ రాజకీయాలలో మచ్చలేని మహానేత ఆయన మరణం పార్టీకి తీరంలోని లోటు అన్నారు ఆయన ఆదర్శాలను పాటిస్తూ పార్టీని ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అని చెప్పారు వి ఎస్ అచ్యుతానందన్ ప్రజా పోరాటాలు చిరస్మరణీయమని అన్నారు 1964 సిపిఎం పార్టీ వ్యవస్థాపకులు,నాటి నుంచి నేటి వరకు నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పని చేశారని తెలిపారు పేద మధ్యతరగతి కార్మిక రైతు ఉద్యమాలలో పనిచేస్తూ సమసమాజ స్థాపన కోసం ఎంతగానో కృషి చేశారని కొనియాడారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సభ్యుడు మడి నరసింహారావు మండల కార్యవర్గ సభ్యుడు ములకల ఉత్తం, కోంద్రుగౌరీ, సంకినేని వెంకటరావు, కొరివి బసవయ్య, ఆర్ శ్రీను, బండారు సారిక, మాదాస్ అఖిల్, గుర్రం నరసయ్య, యాటాల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ గూడెంలో ఆహార పొట్లాల పంపిణీ

**దానధర్మా ట్రస్ట్ చైర్మన్ గంటా రాధా**



మణుగూరు, జులై 22 తొలిఅడుగు:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని విజయనగరం వద్ద ఉన్న ఆదివాసీ గూడెం పెద్దపల్లి లో దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ సేవా కార్యక్రమాన్ని ట్రస్ట్ చైర్మన్ గంటా రాధా స్వయంగా చేపట్టి, గూడెంలో ఉన్న పేద కుటుంబాలకు ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంటా రాధా మాట్లాడుతూ, ఇది సేవ కాదు, నా బాధ్యత అన్నారు. ఆమె తన స్వంత ఖర్చులతో చేసిన ఈ కార్యక్రమం గూడెంలో ఉన్న పెద్దలు, చిన్నవాళ్లూ ఎంతో కృతజ్ఞతతో స్వీకరించారు. ఆకలితో ఉండే చిన్నారులకు ఒక్క పూట అన్నం దొరికిన సంతోషం వారి ముఖాల్లో కనిపించింది. ఇప్పటికే దానధర్మ ట్రస్ట్ ద్వారా మణుగూరు ప్రాంతంలో పలుచోట్ల ఈ తరహా సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయి. పేదలు ఆకలితో ఉండకూడదన్న తపనతో గంటా రాధా ఈ పనిని తాను ఎక్కడా ఆపకుండా కొనసాగిస్తానని స్పష్టం చేశారు. ఒక పూట భోజనంతో కుటుంబాలకు కొంత ఉపశమనం కలుగుతుందని భావించిన ఆమె, ఆ గ్రామానికి పయనమయ్యారు. ఈ కార్యక్రమాన్ని చూసిన గ్రామస్తులు, ఇలాంటి సేవలు చేయడానికి కూడా మనసు కావాలి. ఇది నిజమైన మానవత్వం, అంటూ ఆమెను అభినందించారు.సేవే నిజమైన ధర్మమని నమ్మే గంటా రాధా చేస్తున్న పని ఈరోజు ఎంతో మందికి ఆదర్శంగా మారుతోంది.

## సిద్దిపేటలో ఉండేది రేపు వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే



సిద్దిపేట

సిద్దిపేట గడ్డ మీద ఈ స్టానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖయం అని చిన్నకోదూరు మండల బీఆర్ఎస్ పార్టీమండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్ అన్నారు. . వారు మాట్లాడుతూ ఈరోజు స్థానిక కాంగ్రెస్ నాయకులు చేస్తున్నటువంటి అవాస్తవ వార్తలు ఎలా ఉన్నాయి అంటే వాళ్ల పార్టీ నాయకుని వాళ్ళ పార్టీలో చేర్చుకొని బిఆర్ఎస్ పార్టీ నుంచి మా పార్టీలోకి వచ్చారని దృష్ప్రచారం చేస్తూ ఉన్నారు అని గత కొంతకాలంగా వాళ్ల పార్టీ నాయకులతో మంత్రులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ ఉన్నవారినే ఈరోజు బిఆర్ఎస్ పార్టీ నుంచి వచ్చారని ప్రచారం చేయడం సిగ్గు చేటు..... ఈ మండలంలో ఉన్న కాంగ్రెస్ నాయకులకే సమన్వయం ఏ లేదు కాంగ్రెస్ పార్టీ ఒక నాయకుడు వచ్చి ఎస్సిసెల్ అధ్యక్షుడిని ప్రకటిస్తే అదే నాయకుడి సొంత సోదరుడు ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆ పదవి చెల్లదు అని ప్రకటిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల దృష్టిలో పెట్టుకొని వాళ్ల కాంగ్రెస్ పార్టీ బలహీనపడ్డ విషయాన్ని వాళ్ల పార్టీ అంతర్గత విషయాలను, గ్రూపు రాజకీయాలను కప్పిపుచ్చుకోవడానికి ఈ యొక్క కొత్త నాటకానికి తెర లేపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలలు దాటుతున్న ప్రజలకు ఇంతవరకు చేసింది ఏమి లేదని కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, ఏ పార్టీల నుంచైనా కాంగ్రెస్ పార్టీలోకి పోవడానికి ఏ ఒక్కరు కూడా సిద్ధంగా లేరు అని అన్నారు.ఈ కార్యక్రమం లో %దీ=వా% పార్టీ సీనియర్ నాయకులు, చైర్మన్ లు, మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీ లు, యువజన, విద్యార్థి నాయకులు, పలువురు పాల్గొన్నారు. ....

తొలి అడుగు
తెలుగు దిన పత్రిక
UDYAM - TS-25-0027265

# మిథున్ రెడ్డిది ముమ్మాటికీ అక్రమ అరెస్టే

జగన్ హయాంలో లిక్కర్ ఆదాయం పెరిగింది

ఈ 13నెలల్లో మనీ ట్రయల్ ఎక్కడ చేసారు

ఎక్కడైనా డబ్బులు సీజ్ చేసారా ....

ప్రభుత్వమే అమ్మకాలు చేస్తే, అవినీతి ఎక్కడ జరిగిన్నట్టు...

ఎంపీకి జైలులో కనీస వసతులు కల్పించాలి

మిథున్ రెడ్డి క్లీన్ చిట్ తో బయటకు వస్తారు

సెంట్రల్ జైలు దగ్గర మీడియాతో మాజీ ఎంపీ భరత్




**తొలి అడుగు దినపత్రిక : 22/07/2025 తూర్పుగోదావరి జిల్లా.** రాజమహేంద్రవరం, ఎంపీ మిథున్ రెడ్డిని అక్రమంగానే అరెస్టు చేసారని వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. అసలు ఏ తప్పు చేశారని అరెస్టు చేసినట్లని ఆయన ప్రశ్నించారు. రాజమండ్రి సెంట్రల్ జైలులో మిథున్ రెడ్డి రిమాండ్ లో ఉన్న నేపథ్యంలో జైలు దగ్గర మంగళవారం ఉదయం మాజీ ఎంపీ భరత్ మీడియాతో మాట్లాడుతూ అసలు స్కాం ఎక్కడ జరిగిందని మిథున్ రెడ్డిని అరెస్ట్ చేసారని ప్రశ్నించారు. నిజానికి 2014- 2019 సమయంలో చంద్రబాబు హయాంలో 16,500కోట్లు లిక్కర్ పై వార్షిక ఆదాయం వస్తే, జగన్ హయాంలో ప్రభుత్వ ఆదాయం ఏటా 25వేల కోట్ల రూపాయల వరకు ఆదాయం వచ్చిందని భరత్ చెప్పారు. పైగా ప్రభుత్వమే అమ్మకాలు చేసినపుడు అవినీతికి ఆస్కారం ఎక్కడుందని ఆయన ప్రశ్నించారు. అసలు కొత్తగా డిస్టిలరీలకు జగన్ హయాంలో అనుమతులు ఇవ్వలేదని, గతంలో చంద్రబాబు హయాంలో అనుమతులు ఇచ్చారని, దానిపైనా 2023లోనే కోర్టులో కేసు వేయడం జరిగిందని భరత్ వివరించారు. లిక్కర్ స్కామ్ అని చెప్పడమే కానీ 13నెలల కూటమి పాలనలో మనీ ట్రయల్ ఎక్కడ జరిగిందో తేల్చారా అని ఆయన ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం పట్ల ప్రజల్లో అసంతృప్తి నేపథ్యంలో అక్రమ అరెస్టులతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని భరత్ విమర్శించారు. ఒక పక్క పార్లమెంట్ వర్షాకాల సమావేశాల ప్రారంభం సందర్బంగా ముందురోజే వైసిపికి చెందిన ఎంపీని అందునా ఫ్లోర్ లీడర్ ని అరెస్టు చేయడం ద్వారా సెన్సేషన్ సృష్టించాలని ప్రభుత్వం ఈవిధంగా చేసిందని భరత్ అన్నారు. పైగా ఢిల్లీ లిక్కర్ స్కామ్ తో ఇక్కడ ముడిపెట్టి ఇష్టానుసారంగా చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎక్కడ నుంచి ఏ రూపంలో డబ్బు వచ్చిందో .. ఏమైనా తేల్చారా అని ఆయన నిలదీశారు. ఏవో రెండు డిస్టలరీస్ సీజ్ చేసి, వాళ్ళ ఆస్తుల జప్తు చేశామని చెప్పేస్తే సరిపోదని ఆయన అన్నారు.కేవలం వత్తిడితోనే సిట్ పనిచేస్తోందని ఆయన వాపోయారు. మీకు ఇష్టం వచ్చినట్లు 300పేజీలు చార్జిషీటు తయారుచేసేస్తే అది నిజం కాబోదని భరత్ అన్నారు. మిథున్ రెడ్డి క్లీన్ చిట్ తో బయటకు వస్తారన్నారు. ఇక జైలులో కోర్టు సూచనల ప్రకారం ఒక ఎంపీకి కల్పించాల్సిన కనీస సదుపాయాలు కల్పించడంలో అధికారులు శ్రద్ధ చూపకపోవడం తగదన్నారు. పైగా విజయవాడ ఎసిబి కోర్టుకి తీసుకెళ్తామంటున్నారని ఆయన అన్నారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నందున టివి వంటివి ఏర్పాటు, ప్రతిరోజూ లాయర్ కలవడానికి అనుమతి ఇవ్వడం, వంటివి అమలు చేయాలన్నారు.

# జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి పాలాభిషేకం

జనగామ,జులై 22 తొలిఅడుగు న్యూస్ దిన పత్రిక



తరిగొప్పుల మండలం ఎమ్మెల్యే పల్లా తోనే అభివృద్ధి బీఆర్ఎస్ మండల అద్యుక్షులు పింగిళి జగన్మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి స్థానిక ఎన్నికల్లో గుణపాఠం తప్పదు అధికార ప్రతినిధి చిలువేరి లింగం మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తోనే సాధ్యమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోహన్ రెడ్డి, అధికార ప్రతినిధి చిలువేరి లింగం అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణంలో జనగామ ఎమ్మెల్యే అభివృద్ధి ప్రదాత పల్లా రాజేశ్వర్ రెడ్డి కృషి తోటి మండల నికి 80 ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయి అందులో 62 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పోస్టింగ్ కాపీలు అందజేయడం జరిగింది. పేదలను గుర్తించి ఎమ్మెల్యే కోట నుంచి వచ్చిన ఇందిరమ్మ ఇండ్లను పేదలకు అందజేసిన పల్లా రాజేశ్వర్ రెడ్డి కి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్ రెడ్డి, అధికార ప్రతినిధి చిలువేరి లింగం, పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీపై తప్పుడు ప్రచారం చేసిన కాంగ్రెస్ పార్టీకి స్థానిక ఎన్నికల్లో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఇటీవల జరిగిన ప్రమాదంలో చికిత్స పొందుతూ ప్రతినిత్యం మండల అభివృద్ధిపై అధికారులతో చర్చించి అనేక కార్యక్రమాలు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో ప్రారంభించిన ఘనత జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికే దక్కుతుందని తెలిపారు. అనంతరం అధికార ప్రతినిధి చిలివేరి లింగం మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతి పేదల కుటుంబాలను అభివృద్ధి పరిచే విధంగా, పార్టీలకు అతీతంగా నిత్యం ప్రజల శ్రేయస్సు కొరకే పోరాడుతున్న మన ప్రియతమ నాయకుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి దొరకడం మనం చేసుకున్న పుణ్యం అని కొనియాడారు. అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం... ఇందిరమ్మ ఇండ్ల విషయంలో పేదలకు ఉపయోగపడే ఇళ్లను కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే లబ్ధి చేకూరే విధంగా చేయడం సిగ్గుచేటు అని హేళన చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జి మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఇమ్మడి శ్రీనివాస్ రెడ్డి,చింతకింది సురేష్,మండలం బి ఆర్ ఎస్ అధ్యక్షులు పింగిలి జగన్మోహన్ రెడ్డి,అధికార ప్రతినిధి చిలువేరు లింగం,తరిగొప్పుల మండలం బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ కొండ కుమార్,మాజి జెడ్పిటిసి వెంకట్ రెడ్డి,మాజి వైస్ ఎం పి పి చెన్నూరి ప్రమీల సంజీవులు,మాజి సర్పంచ్ ప్రభుదాస్,ఉప సర్పంచ్ అంకం శ్రీనివాస్,మాజి జుమ్లాల్,ఏడేల్లి శ్రీనివాస్ రెడ్డి,బెల్లం రాజు,యూత్ అధ్యక్షులు మల్యాల సుధీర్,వంగ రామరాజులు,బుస యాదగిరి,పాండ్యల రాజు,నేతుల సత్తయ్య,వెంకట్ రాజయ్య,ఎదునూరి నర్సిములు,ఆవుల సంపత్,పెద్ద ఉప్పలయ్య,సి హెచ్.కుమార్, కథ కిరణ్,సి హెచ్.జైపాల్,వై ఉప్పలయ్య,ఆవుల కనకయ్య,పరుమని కొమురయ్య,గొలుసుల రాజు,సారయ్య,బత్తుల రాజు,ఆవుల సంపత్,సొంటెక్క ఓదెలు,గొలుసుల అంజయ్య,గాజ్వెల్ సత్తయ్య,మూడవత్ భీమా,%జూ%. మోహన్,మండలం గ్రామ సర్పంచులు,అబ్దుల్ నాగారం, రామరాజుపల్లి,సోలిపూర్, బొంతగట్టు నాగారం, బోత్తలాపర్రె,మండలం సీనియర్ నాయకులు,ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు,

# కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వం






స్థానిక ఎన్నికల్లో ఆరు గ్యారంటీలే పార్టీ నీ గెలిపిస్తాయి

కాంగ్రెస్ పార్టీలో చేరిన వార్డ్ మెంబర్లు,నాయకులు

చిన్నకోడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్

తొలి అడుగు చిన్న కోడూరు న్యూస్

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలు సీఎం రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రజా పాలన అభివృద్ధికి ఆకర్షితులై చిన్నకోడూరు మండలం చౌడారం తాజా మాజీ వార్డ్ మెంబర్లు, చిన్నకోడూర్ మండల బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి అలాగే నాయకులు చిన్నకోడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ సమక్షంలో కార్మిక మైనింగ్ శాఖ, మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు గడ్డం వివేక్ గారు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనాలో అమలవుతున్న ఆరు గ్యారెంటీలు,అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం బీసీ లపై చిత్తశుద్ధి తో 42% రిజర్వేషన్, అదేవిధంగా దేశ చరిత్రలో ఏ పార్టీ చేయనివిధంగా ఏస్సీ వర్గీకరణ అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి గారికి దక్కుతుందన్నారు రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు చిన్నకోడూరు మండలం చౌడారం తాజా మాజీ వార్డ్ మెంబర్ బి ఆర్ ఎస్ నాయకులు ఎదుగాని లహరి శ్రీనివాస్, ఎల్లమ్మ జాలుకు చెందిన తాజా మాజీ వార్డ్ మెంబర్ కొరవేణి యాదగిరి, పార్టీ చిన్నకోడూరు మండల బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మేడోజు దుర్గ చారి,నాయకులు కొరవేణి కనకయ్య, నరేష్, పెద్ద రాజు తదితరులు పెద్ద ఎత్తున పార్టీ లో చేరారు ఈ కార్యక్రమం లోకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మీసంమహేందర్, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ఉడుత ప్రశాంత్, ఎస్సీ సెల్ మండల మాజీ అధ్యక్షులు నమండ్ల వినోద్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు ఉడుత జయంత్, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతిరెడ్డి, రాజవర్ధనరెడ్డి, గొట్టి పర్తి చందు, నరేష్ రాజు,నక్క రాజు, కొమ్ము ఎల్లయ్య, తదితరులు పాల్గొనడం జరిగింది.

## జక్కంపూడి రాజా దీక్ష భగ్నం..!



**తొలి అడుగు దినపత్రిక :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా. మండపేట హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు.గత తొమ్మిది రోజులుగా పేపర్ మిల్లు కార్మికుల సమస్యలపై ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడుతున్న జక్కంపూడి రాజా గారిని అర్ధ రాత్రి సుమారు 150 మంది పోలీసులతో వచ్చి హౌస్ అరెస్ట చేశన జక్కంపూడి రాజా ఆయనను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్రీ పాపారాయుడు మర్యాదపూర్వకంగా ఆయనను కలిశారు తెల్లవారుజామున 3 గంటలకు రాజమహేంద్రవరం పేపర్ మిల్లు ఎదురుగా ఉన్న కళ్యాణమండపంలో ఉన్న జక్కంపూడి ని ఈరోజు ఉదయం 9 గంటలకు ఆమరణ నిరాహారదీక్షకు సిద్ధమవుతున్న తరుణంలో ఆయనను ఇంటికి తరలించి హౌస్ అరెస్ట్ చేశారు పేపర్ మిల్లు కి 500 మీటర్ల దూరంలో ఏ విధమైన ఆందోళనలు, నిరసనలు చేపట్టకూడదు అనే సాకుతో అక్రమంగా అరెస్ట్ చేసి దీక్షను ముందస్తుగా భగ్నం చేసిన పోలీసులు. జక్కంపూడి రాజాతో పాటూ మరో 50 మందిని ప్రివెంటివ్ అరెస్ట్ చేసి 3 టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీసులు పాపారాయుడు మాట్లాడుతూ కార్మికుల కోసం పోరాడుతున్న రాజా ను అక్రమంగా హౌస్ అరెస్ట ని ఆయన ఖండించారు ఆయనతోపాటు జడ్పిటిసి కుడిపూడి భవాని రాంబాబు సాధనాల శివ భగవాన్ పలివెల సుధాకర్ ఉన్నారు.

## వ్యభిచారం చేయమని ఒత్తిడి..

## నిరాకరించిందని ప్రియుడు చాకుతో పొడిచి హత్య.



**తొలి అడుగు దినపత్రిక :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా. రాజోలు రాజోలు మండలం బి.సావరం గ్రామం సిద్ధార్థనగర్ లో ఓ వివాహిత యువతిని ఆమె ప్రియుడు దారుణంగా హత్య చేసిన ఘటన చోటు చేసుకుంది. స్థానికంగా నివాసముంటున్న ఓలేటి పుష్ప (22) గతంలో వివాహం చేసుకుని విడాకులు తీసుకుంది. అనంతరం షేక్ షమ్మ (22) అనే యువకుడితో కలిసి గత ఆరు మాసాలుగా బి.సావరం గ్రామంలో అద్దె ఇంట్లో సహజీవనం చేస్తోంది. షమ్మ గత కొన్ని రోజులుగా మద్యంతాగి పుష్పను వ్యభిచారం చేయాలని గొడవపడుతూ ఒత్తిడి చేయడం ప్రారంభించాడు. బుధవారం రాత్రి 10 గంటల సమయంలో "నా వెంట రావాలి" అంటూ మరోసారి అదే విషయంపై వాదన చోటుచేసుకుంది. పుష్ప నిరాకరించడంతో కోపంతో షేక్ షమ్మ ఆమెను చాకుతో ఎడమ రొమ్ము మీద, కాలిపై పొడిచి హత్య చేశాడు. దీనితో పాటు పుష్పను అడ్డుకునే ప్రయత్నం చేసిన ఆమె తల్లి గంగ, సోదరుడిని కూడా గాయపరిచి పరారయ్యాడు. తీవ్రంగా రక్తస్రావం అయిన పుష్ప ఘటనాస్థలంలోనే మృతి చెందింది. సమాచారం అందుకున్న రాజోలు సీఐ నరేష్ కుమార్ ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేశారు. నిందితుడు షేక్ షమ్మ కోసం 2 టీమ్ లతో గాలింపు చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## సుంకేసుల గ్రామం ఎస్సి పాలెంలో

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం

**(తొలి అడుగు న్యూస్ : జిల్లా స్టాఫ్ రిపోర్టర్ )**



ప్రకాశం జిల్లా,పెద్దారవీడు మండలం వై. పాలెం టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు మాజీ ఎంపీపీ చంద్రగుంట్ల నాగేశ్వరావు మరియు మాజీ సర్పంచ్ అనుముల ప్రసాద్, ఎంపిటీసీ భూతపాటి అబ్రావతి (సాల్మన్), బూత్ కన్వీనర్ లు కాకర్ల మార్కు, దర్శనం విజయరాజు ఆధ్వర్యంలో మంగళవారం సుంకేసుల గ్రామం ఎస్సి పాలెం లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బూత్ కన్వీనర్ లు మరియు టీడీపీ నాయకులు 252వ బూత్ లో దాదాపు 250 పేర్లు పూర్తిగా మొత్తం టీడీపీ అప్ ద్వారా పూర్తి చేసినట్లు వారు తెలిపారు. అనంతరం టీడీపీ నాయకులు మాట్లాడుతూ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ పథకాల గురించి తెలియజేస్తూ కరపత్రాలు పంపిణి చేస్తూ ప్రజలకు వివరించారు. సీఎం చంద్రబాబు సారథ్యంలో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకుంది. ఏడాది పాలనలో వృద్ధులకు పింఛన్ రూ.4 వేలకు పెంపు, తల్లికి వందనం, దీపం, మెగా డీఎస్సీ వంటి హామీలు ప్రతిష్టాత్మకంగా అమలు చేశారు. ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అని జిల్లాలో ఎక్కడికి అయినా ఆధార్ చూపించి ప్రయాణం చేయొచ్చని చంద్రబాబు హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమం లో బూత్ కన్వీనర్ లు కాకర్ల మార్కు, దర్శనం విజయరాజు, టీడీపీ నాయకులు భూతపాటి సామేలు, భూతపాటి ఏలీయా, భూతపాటి శ్యామ్, కాకర్ల రాములు, జడి నడిపయ్య, బెజవాడ దానం, నల్లూరి ఆవులయ్య, నల్లూరి ప్రసాద్ టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.....

## కుక్కల దాడికి గాయపడిన ఉపాధ్యాయుడు

**( తొలిఅడుగు న్యూస్ :జిల్లా స్టాఫ్ రిపోర్టర్ )**



ప్రకాశం జిల్లా కంభం మండలం కందులాపురం కాలనీ సమీపంలో గత సంవత్సరం నుండి కుక్క లు బైకు వెంటపడి దాడికి ఎంతోమంది గాయపడినారు.పంచాయతీ వాళ్ళకి ఎన్నిసార్లు కంప్లైంట్ ఇచ్చిన నిమ్మకు నిరీత్తి నట్టు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు.ఈరోజు ఉదయం 8-30నిముషాలకు బైక్ పై వెలుతున్న చాట్ల బాబు(టీచర్ )ను నాలుగు కుక్కలు బైకువెంటపడి బైకును కిందపడేలా చేసి గాయపరచాయి ఇప్పటికి అయినా పంచాయితీ వారు కుక్కల నుండి ప్రజల ప్రాణాలకు ఇబ్బంది లేకుండా చేయగలరా లేదా అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

తొలి అడుగు
తెలుగు దిన పత్రిక
UDYAM - TS-25-0027265

# ఈటల పెద్ద మోసగాడు కేసీఆర్‌ని విమర్శించే స్థాయి ఈటలది కాదు

- హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి: అఖిల్ వంశీ
- రాజకీయ భిక్ష పెట్టింది కేసీఆర్ కాదా....
- అవినీతి తో అక్రమంగా సంపాదిస్తే పార్టీ నుంచి వెల్లగొట్టారు.
- హుజురాబాద్ గడ్డ కేసీఆర్ అడ్డా.
- బిఆరెస్ కార్యకర్తల జోలికి వస్తే ఉరికించి కొడుతాం.
- బీజేపీ లోకి వెళ్లిన ప్రతి ఒక్కరు బిఆరెస్ లోకి వాపస్ రావాలి.
- గుడ్లు అమ్ముకునే స్థాయి బంగారు గుడ్లు అమ్ముకునే స్థాయికి ఎలా పోయావ్
- బండి సంజయ్ ట్రాప్ లో పడింది నేను కాదు ఈటలనే.
- హుజురాబాద్ ప్రజలు ఈటల ను ఎప్పుడో మరచిపోయారు.
- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నిలబెట్టుకోవాలి.
- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి.



ఈటల రాజేందర్ పెద్ద మోసగాడని టికెట్ ఇచ్చి అన్నం పెట్టిన కేసీఆర్ తో పాటు హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలను నమ్ముకున్న కార్యకర్తల ను కూడా మోసం చేశాడని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ధ్వజమెత్తాడు. మంగళవారం హుజురాబాద్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈటల రాజేందర్ ది కేసీఆర్ ను విమర్శించే స్థాయి కాదని, కెసిఆర్ పెట్టిన భిక్షతో పదవులు పొంది ఇప్పుడు కేసీఆర్ ని విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. ఈటలకు రాజకీయ బిక్ష పెట్టి 2 సార్లు మంత్రిగా చేసిన కేసీఆర్ విమర్శించడం అంటే తిన్నింటి వాసాలు లెక్కబెట్టడమే అవుతుందని అన్నారు. దేవుడు లాంటి కేసీఆర్ను విమర్శిస్తే పుట్టగతులు ఉండవని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లో ఉన్నప్పుడు లేని బీసీల మీద ప్రేమ ఇప్పుడు కొత్తగా ఎలా పుట్టిందని ఆయన ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీలో ఉండి పార్టీకే వెన్నుపోటు పొడిచి ముఖ్యమంత్రి కావాలనుకున్న నీ ఆశలను బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు తిప్పి కొట్టారని అన్నారు. పేద ప్రజల నెత్తుటి రక్తాన్ని పీల్చి వందల ఎకరాలు కబ్జా చేస్తే దానిని సహించని కెసిఆర్ పార్టీ నుంచి బయటకు వెళ్ళగొట్టింది నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు. కొడుకు బిడ్డ పేర్లు పక్కన రెడ్డి అని పెట్టుకున్న నీవు బీసీ ఎలా అయితావని ఆయన ప్రశ్నించారు. కమలాపూర్ లో ఉన్న ఈటెల బంధువులను ఏనాడైనా హైదరాబాద్కు తీసుకువెళ్లి కనీసం అన్నం పెట్టావా అంటూ ధ్వజమెత్తారు. ఈటల రాజేందర్ బిసి ముసుగులో ఉన్న దొర అని అన్నారు. గుడ్లు అమ్ముకునే స్థాయి నుంచి బంగారు గుడ్లు అమ్ముకొని వరకు ఎలా ఎదిగామని ఆయన అన్నారు.

హుజురాబాద్ గడ్డ
బిక్ష పెడితే షామీర్పేట్ గడ్డ నాది అని ఎలా అంటావాని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లో నాటి టిఆర్ఎస్ కార్యకర్తలను మభ్యపెట్టి తన వెంట తిప్పుకొని ఇప్పుడు షామీర్పేట్ కి వెళ్లి వాళ్లను నట్టేట ముంచారని అన్నారు. ఈటెల వెంట వెళ్లిన టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధైర్య పడవద్దని టీఆర్ఎస్ తలుపులు ఎప్పుడు తెరిచే ఉంటాయని, ఈటలను నమ్ముకొని మోసపోయిన వారంతా తిరిగివస్తే వారికి ఎప్పుడు ఆహ్వానం పలికేందుకు హుజురాబాద్ నియోజకవర్గం లో నేను సిద్ధంగా ఉంటానని అన్నారు. ఈటల రాజేందర్ బిఆర్ఎస్ కార్యకర్తల జోలికి వచ్చి ఇబ్బందులకు గురి చేస్తే చూస్తూ ఊరుకోనని హెచ్చరించారు. ఈటల రాజేందర్ పార్టీలో చేరక ముందే మా నాన్న సాయినాథ్ రెడ్డి, కెప్టెన్ లక్ష్మి కాంతారావు హుజురాబాద్ నియోజకవర్గం లో అన్ని స్థానాలు గెలిపించాలని గుర్తు చేశారు. హుజురాబాద్ గడ్డ ఎప్పటికీ కెసిఆర్ అడ్డాగానే ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. రానున్న గ్రామపంచాయతీ మున్సిపల్ అన్ని ఎన్నికలలో హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రతి పోటీలో టిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించి తీరుతానని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ తో వెళితే నన్ను బిజెపిలో కలుస్తానంటూ మాట్లాడటం సిగ్గుచేటు అని అన్నారు. అలా అయితే ఇటీవల ఈటెల రాజేందర్ బట్టి విక్రమార్కతో ఒక ఫంక్షన్కు వెళ్లారని అక్కడ దిగిన ఫోటో తను అఫీషియల్ అకౌంట్లో పోస్ట్ చేశారని అలా అయితే ఈటల రాజేందర్ కూడా కాంగ్రెస్లో చేరుతున్నారా అని ఆయన ప్రశ్నించారు. బండి సంజయ్ ట్రాప్ లో కౌశిక్ రెడ్డి పడ్డారని ఈటెల మాట్లాడుతున్నారని బండి సంజయ్ ట్రాప్ లో పడింది నేను కాదని ఈటలనేనని అన్నారు. హుజరాబాద్ నియోజకవర్గం లోని కొన్ని గ్రామాలకు 25 వేల చొప్పున పంపించి తన ఇంటి ముందు ధర్నా చేయాలని విజ్ఞప్తి చేసినప్పటికీ పట్టుమని 200 మంది కూడా వెళ్లలేదని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం ఈటెల రాజేందర్ ను ఎప్పుడో మర్చిపోయిందని, ఇక హుజురాబాద్ లో ఈటెల రాజేందర్ కి ఎలాంటి మద్దతు దొరకదని విషయాన్ని మర్చిపోకూడదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన ఘాటుగా స్పందించారు. హుజురాబాద్ నియోజకవర్గం లో దళిత బంధు రెండో విడత వెంటనే అమలు చేయాలని, సుమారు 40000 మంది ఇంద్ర మహిళ కోసం దరఖాస్తులు పెట్టుకున్నారని వారందరికీ వెంటనే ఇందిరమ్మ ఇల్లు కూడా కేటాయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను హుజురాబాద్ లో పూర్తిస్థాయిలో అమలు చేసే వరకు వదిలిపెట్టేదే లేదని ఆయన అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బి ఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ రావు, ఎంపీపీలు రాణిసురేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, కన్నూరి సత్యనారాయణరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ గందే రాధిక శ్రీనివాస్, రాజేశ్వరరావు తక్కలపల్లి, సంగేమ్ ఐలయ్య, రంజిత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చదివిన బడి రుణం తీర్చుకుందాం రండి!





**పూర్వ విద్యార్థులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపు..**
**ఆరు నెలల్లో పాఠశాల రూపురేఖలు మారుస్తానని హామీ..**
**చరిత్ర కలిగిన పాఠశాలగా జానంపేట బడికి కితాబు..**
**పాఠశాలను పూర్తిగా పరిశీలించిన ఎమ్మెల్యే..**
**ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన పాఠశాల బృందం..**

**తొలి అడుగు న్యూస్ - షాద్ నగర్ :**

ఈ పాఠశాలలో చదివి నాయకులుగా, ఇతర రంగాలలో ప్రముఖులుగా ఎదిగిన పూర్వ విద్యార్థులు శిథిలావస్థలో ఉన్న పాఠశాలకు సాయం చేయాలని.. చదివిన పాఠశాల రుణం తీర్చుకునేందుకు ముందుకు రావాలని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ కేంద్రంలోని ఫరూఖ్ నగర్ ప్రభుత్వ జెడ్ పి హెచ్ ఎస్ (ఫరూక్ నగర్ హైస్కూల్) పాఠశాలను మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎన్.సీ.సీ యూనిఫాంలో ఆయనకు ఘనస్వాగతం పలికారు. అదేవిధంగా ఎంఈఓ మనోహర్, ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు శాలువాలతో, బొకేలతో ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఆయన పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం పనులను ప్రారంభించారు. అనంతరం శిథిలావస్థలో ఉన్న పాఠశాలను పూర్తిస్థాయిలో ఆయన పరిశీలించారు. ఒక ఎన్జీవో సంఘం సహకారంతో సుమారు 40 లక్షల రూపాయల దీంతో కొన్ని పనులు చేపట్టడానికి ముందుకు వచ్చారని ఇంకా పూర్వ విద్యార్థులు తలుచుకుంటే మనతో మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. పాఠశాలను ఆరు నెలల్లో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతానని ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు ఆయన హామీ ఇచ్చారు. విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని ఉపాధ్యాయులను కోరారు. విద్యార్థులు చక్కగా చదువుకొని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

**ఖద్దరు వేసుకునేది కలెక్షన్ల కోసం కాదు: ఎమ్మెల్యే**

రాజకీయాల్లో ఉన్న ప్రతి నాయకుడికి ఒక బాధ్యత ఉంటుంది. ఖద్దరు బట్టలు వేసుకునేది ఖరీదైన కార్లలో షికార్లు చేయడానికో, కలెక్షన్లు చేయడానికి కాదు.. ప్రజల మధ్యన ఉండాలి.. ప్రజా జీవితాన్ని అర్థం చేసుకొని వారి కోసం నిరంతరం పనిచేయాలి.. అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఉద్వేగ భరితంగా అన్నారు. పాఠశాలలో సమస్యలను చూసి చలించిన ఆయన ఎన్జీవోలు అందించిన సహకారం, తన సొంత నిధుల ద్వారా పాఠశాలకు సేవలు అందిస్తున్నానని, పూర్వ విద్యార్థులు ముందుకు వస్తే మరింత విస్తృతమైన సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ఎవరు రాకపోయినా ఈ పాఠశాల అభివృద్ధి బాధ్యత తనదేనని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామీణ పాఠశాలల్లో చదివి అంత ఎత్తుకు ఎదిగాడని, ప్రభుత్వ పాఠశాలల వల్ల నాణ్యమైన విద్య వస్తుందని అది సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు. ఒక వ్యక్తి చదువు తన కుటుంబానికి మాత్రమే కాదు.. దేశానికి కూడా ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. పాఠశాలలను పటిష్టంగా నిర్మించడం, అక్కడ మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం, మంచి ఉపాధ్యాయులను నియమించడం ప్రభుత్వాల బాధ్యత అని అన్నారు. గడిచిన పదేళ్లలో గత ప్రభుత్వం విద్యార్థుల కోసం ఏం చేసిందో ఒక్కసారి ప్రశ్నించుకోవాలని అన్నారు. ఫరూక్ నగర్ హైస్కూల్ లో అదనపు తరగతి గదులు నిర్మిస్తామని కూలగొట్టిన గత పాలకులు స్థానిక నాయకుడు ఒకరు మళ్లీ ఈ పాఠశాల బాగోగులు పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధిక ప్రాధాన్యత విద్యగా ఇస్తున్నారన్నారు. ఫరూక్ నగర్ పాఠశాల ఎంతో చరిత్ర కలిగిన పాఠశాల అని, ఎంతోమంది మేధావులను ప్రపంచానికి అందించిందని అలాంటి పాఠశాల దుస్థితిలో ఉండటం బాధాకరమని అన్నారు. ఈ పాఠశాలను అన్ని విధాలుగా రూపురేఖలు మార్చి ఉపాధ్యాయులకు కానుకగా ఇస్తానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు..

## విద్యార్థినీ విద్యార్థులకు సైకిల్ పంపిణీ

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



**తొలి అడుగు ప్రతినిధి వినయ్ ఇల్లంతకుంట మండలం**

మోదీ కానుకగా కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు అందిస్తున్న సైకిళ్ల పంపిణీ కార్యక్రమం మంగళవారం రోజున హుజురాబాద్ నియోజకవర్గం లోని ఇల్లందకుంట మండల కేంద్రం లో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, ఇల్లందకుంట మండల విద్యాధికారి , స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి విద్యార్థిని విద్యార్థులకు సైకిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంటు పరిధిలోనీ ప్రభుత్వ పాఠశాలలో పదవతరగతి చదువుతున్న దాదాపు 20వేల విద్యార్థిని విద్యార్థులందరికీ కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ సైకిళ్లను అందించడం గొప్ప విషయమన్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాల లో 10వ తరగతి చదువుకునే విద్యార్థిని విద్యార్థుల ప్రయాణ, రవాణా కష్టాలు అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థినీ విద్యార్థుల ప్రయాణ రవాణా కష్టాల గురించి రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రాములు నాయక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కటంగూరి అనిల్ రెడ్డి,మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుల రమేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు గుత్తికొండ రాంబాబు,కంకణాల రవీందర్ రెడ్డి,కంకణాల సురేందర్ రెడ్డి నల్ల లింగారెడ్డి, బొమ్మాడి శ్రీధర్,మట్ట పవన్ రెడ్డి,తాళ్ల పాపిరెడ్డి, మురహరి గోపాల్,గుర్రాల సధాకర్ రెడ్డి,ఇంగ్లే రమేష్, చదువు సాయిరెడ్డి, మద్దూరి మల్లేష్,ఉప్పు దుర్గయ్య, కొక్కుల దేవేందర్, ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, గురుకుంట్ల అనిల్ , తిప్పరబోయిన సమ్మయ్య,కోడం భరత్, చిప్పతి శ్రీకాంత్,శీలం సాయిప్రసాద్ రెడ్డి, భద్రయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు

## కేరళ మాజీ ముఖ్యమంత్రి వియస్ అచ్యుతానందన్ ఆశయాలను కొనసాగిద్దాం

**సంస్మరణ సభ లో సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి ఎన్ రాజు పిలుపు**



**తొలి అడుగు న్యూస్ - షాద్ నగర్**

కేరళ మాజీ ముఖ్యమంత్రి వి యస్ అచ్యుతానందన్ ఆశయాలను కొనసాగిద్దామని సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి రాజు పిలుపు నిచ్చారు..ఈరోజు సిపిఎం పార్టీ కార్యాలయంలో పార్టీ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీను నాయక్ అధ్యక్షతన జరిగిన సంస్మరణ రాజు సభలో మాట్లాడుతూ అనారోగ్యంతో కామ్రేడ్ వి.ఎస్. అచ్యుతానందన్ నిన్న మరణించారు.. కమ్యూనిస్ట్ ఉద్యమంలో అత్యుత్తమ నాయకుడు మరియు అనుభవజ్ఞుడైన వి.ఎస్. అచ్యుతానందన్ మరణం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. వి.ఎస్. అచ్యుతానందన్ పొలిట్ బ్యూరో మాజీ సభ్యుడు. ఆయన వయస్సు 101 సంవత్సరాలు. అచ్యుతానందన్ కేరళలో వివిధ పోరాటాలకు నాయకత్వం వహించిన సమర్థుడైన నాయకుడు, 1940లో, ఆయనకు కేవలం పదిహేడేళ్ల వయసులో, వి.ఎస్. కమ్యూనిస్ట్ పార్టీలో చేరారు. కుట్టనాడ్లో భూస్వాములచే దారుణమైన దోపిడీకి గురైన వ్యవసాయ కార్మికుల మధ్య పని చేయడానికి కృష్ణ పిళ్లై అతనికి అప్పగించారు. ట్రావెన్కోర్ దివాన్కు వ్యతిరేకంగా జరిగిన పున్నప్రా వాయలార్ తిరుగుబాటు సమయంలో, విఎస్ అజ్ఞాతంలోకి వెళ్లాల్సి వచ్చింది. అరెస్టు అయిన తర్వాత, అతను తీవ్రమైన కస్టోడియల్ హింసకు గురయ్యాడు.. విఎస్ ఏడు పర్యాయాలు కేరళ అసెంబ్లీకి ఎన్నికయ్యారు, ఆయన రెండు పర్యాయాలు ప్రతిపక్ష నాయకుడిగా పనిచేశారు మరియు 2006 నుండి 2011 వరకు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ముఖ్యమంత్రిగా ఆయన పదవీకాలంలో శ్రామిక ప్రజల సంక్షేమం కోసం అనేక శాసన మరియు పరిపాలనా చర్యలు తీసుకున్నారు.. పార్టీతో తన ఎనిమిదిన్నర దశాబ్దాల అనుబంధంలో, కేరళలో కమ్యూనిస్ట్ ఉద్యమం స్థిరమైన వృద్ధిని సాధించింది. ప్రజా వక్తగా విఎస్ ప్రేక్షకులతో నేరుగా సంభాషించే కళలో ప్రావీణ్యం సంపాదించారు. కఠినమైన జీవనశైలి మరియు సామాజిక న్యాయం పట్ల అచంచలమైన నిబద్ధతకు పేరుగాంచిన వి.ఎస్. అచ్యుతానందన్ కేరళ రాజకీయాలపై చెరగని ముద్ర వేశారు. ఆయన భార్య, కుమారుడు మరియు కుమార్తెకు హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేస్తోంది.. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు శ్రీను నాయక్ బేరి శ్రీనివాస్ నాయకులు మహమ్మద్ బాబు కావలి రాజు వడ్ల చంద్రమౌళి వెంకటరమణ ఆంజనేయులు గౌడ్ బలరాం గౌడ్. నరసింహులు గౌడ్. శ్రీకాంత్. ఆది. శివ శంకర్ సుమేర్ ఆరిఫ్.అయాన్.. మహేష్ తదితరులు పాల్గొన్నారు..

## ఇంటర్ రెండవ సంవత్సరము మరియు ఐదవ తరగతి గాను మిగిలిన సీట్లకు అర్జీ




**(తొలి అడుగు : న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** ప్రకాశం జిల్లా కంభం మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం (బాలికలు) పాఠశాల/ కళాశాల నందు ఇంటర్ రెండవ సంవత్సరం నకు గాను 14 సీట్లు ఖాళీగా ఉన్నవి ఆసక్తిగల విద్యార్థులు అర్జీ దాఖలు చేసుకోవలెను విద్యార్థులు ఇంటర్ మొదటి సంవత్సరము 2024- 2025 మార్చి నందు పాసై ఉండవలెను ఐదవ తరగతికి 4 సీట్లు ఖాళీగా ఉన్నవి ఆసక్తి గలవారు అర్జీని దాఖలు చేసుకొని ఈ సదవకాశాన్ని వినియోగించుకుని విద్యార్థులు వారి బంగారు భవిష్యత్తుకు బాటగా మార్చుకోవాలని ప్రిన్సిపల్ డాక్టర్ కె.మధురవాణి తెలియజేశారు

తొలి అడుగు
తెలుగు దిన పత్రిక
UDYAM - TS-25-0027265

# విద్యావ్యవస్థను విధ్వంసం చేశారు

- ఆంబోతుల్లా అరుపులు తప్ప చేసింది ఏమీ లేదు
- అక్షర కాంతులకే కాంగ్రెస్ తొలి ప్రాధాన్యత..
- జానంపేట బడికి వెలుగులు తీసుకొస్తా..
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- రూ. 65 లక్షలతో ఫరూక్ నగర్ హైస్కూల్ అదనపు తరగతి గదులకు శంకుస్థాపన




**తొలి అడుగు న్యూస్ - షాద్ నగర్**

విద్యా వ్యవస్థను గత ప్రభుత్వం విధ్వంసం చేసింది.. భవనాలను శిధిలాలుగా మార్చింది.. విద్యార్థుల మేధస్సును నిర్వీర్యం చేసింది.. ఆంబోతుల్లా అరవడం తప్ప గత ప్రభుత్వ పాలకులు చేసింది ఏమీ లేదు.. కానీ కాంగ్రెస్ అక్షర కాంతులకే తొలి ప్రాధాన్యత ఇస్తుంది.. అదే మార్గంలో జానంపేట జడ్.పి.హెచ్.ఎస్ (ఫరూక్ నగర్ హైస్కూల్) ఉన్నత పాఠశాలను కూడా తీర్చిదిద్దుతా.. అంటూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హామీ ఇచ్చారు. ఫరూక్ నగర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలను మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపక బృందం స్థానిక ఎంఈఓ మనోహర్ ఆధ్వర్యంలో ఎన్సీసీ విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి ఏర్పాటుచేసిన సభలో మాట్లాడుతూ.. పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించి నాణ్యత ప్రమాణాలను పెంచాలన్నది ప్రభుత్వం ముందున్న లక్ష్యం అని అన్నారు. అందుకే పాఠశాల భవన నిర్మాణాలు, ఏకీకృత పాఠశాల అభివృద్ధి చేపట్టారని వివరించారు. ఉపాధ్యాయుల పదోన్నతుల ద్వారా వారిని మరో అడుగు ముందుకు వేయించి చక్కని బోధన చేసేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. గత పాలకుల పదేళ్ల వైఫల్యం వల్ల నియోజకవర్గంలో బడులన్నీ పాతబడిపోయి, కనీసం ప్రహారీలు కూడా లేని స్థితిలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తీసుకువచ్చి కొందుర్గులో ఏకీకృత పాఠశాల, మొగిలిగిద్ద పాఠశాల అభివృద్ధి వంటి కార్యక్రమాలు చేయించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రారంభోత్సవాన్ని కూడా స్వయంగా సిఎం రేవంత్ రెడ్డి ద్వారా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. గత పాలకులు మన ప్రాంత చారిత్రాత్మక పాఠశాలలపై వివక్ష ప్రదర్శించారు కాలయాపన చేశారు తప్ప ఇక్కడ ఒరగపెట్టింది ఏమీ లేదని విమర్శలు గుప్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మనోహర్, ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి తదితర అధ్యాపక బృందం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, నాయకులు కృష్ణారెడ్డి, చేన్నయ్య, శ్రీకాంత్ రెడ్డి, బాలరాజు గౌడ్, చెంది తిరుపతిరెడ్డి, ముబారక్ అలీ ఖాన్, జమ్రుద్ ఖాన్, మహమ్మద్ ఇబ్రహీం, రఘునాయక్, అందే మోహన్, పాష, మహబూబ్, వీర్లపల్లి అన్వర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్, మల్లేష్, గ్రంధాల అభివృద్ధి కమిటీ చైర్మన్ మదన్మోహన్ రెడ్డి, మసూద్ ఖాన్, ముబారక్ అలీ ఖాన్, సీనియర్ ఉర్దూ పాత్రికేయులు మన్సూర్ అలీ ఖాన్, దంగు శ్రీనివాస్ యాదవ్, దిలీప్, గంగ ముని సత్తయ్య, సయ్యద్ ఖదీర్, నక్క బాలరాజు గౌడ్, మంగులాల్ నాయక్, సుదర్శన్ గౌడ్, క్యాసెట్ శీను తదితరులు పాల్గొన్నారు..

# చలో గన్ పార్క్ తరలి వెళ్లిన తెలంగాణ ఉద్యమకారులు





- తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షుడు ఎక్కటి సంజీవరెడ్డి
- తెలంగాణ ఉద్యమకారుల విభజన విభాగం రాష్ట్ర కో కన్వీనర్ అన్నం ప్రవీణ్

**హుజురాబాద్**

హైదరాబాదులో నిర్వహించే ఛలో గన్ పార్క్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షుడు ఎక్కటి సంజీవరెడ్డి మరియు తెలంగాణ ఉద్యమకారుల విభజన విభాగం రాష్ట్ర కో కన్వీనర్ అన్నం ప్రవీణ్ ఆధ్వర్యంలో హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట ఇల్లందకుంట వీణవంక కమలాపూర్ మండలాల నుంచి ఉద్యమకారులు బయలుదేరడం జరిగింది ముందుగా జమ్మికుంట లోని అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ అమరవీరులకి నివాళులు అర్పించారు నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు తెలంగాణ ఉద్యమకారులు తమ సమయాన్ని వృధా చేసుకుని తమ ఆర్థిక విధానాన్ని చిన్నాభిన్నం చేసుకుని ప్రాణాలకు సైతం తెగించి కొట్లాడి తెచ్చుకున్నటువంటి స్వరాష్ట్ర సాధనకై ఉద్యమించిన ఉద్యమకారులని విస్మరించడం వారికి తగిన గుర్తింపును ఇవ్వకపోవడం చేసినందున ఇప్పుడున్న ప్రజా ప్రభుత్వం ఉద్యమకారులని గుర్తించి మేనిఫెస్టోలో పొందుపరిచినటువంటి హామీలను త్వరతగినగా నెరవేర్చాలని ఝూర?ండ్ రాష్ట్రం తరహాలో రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసినటువంటి ఉద్యమకారులందరినీ గుర్తించే ఏదైతే 250 గజాల ఇండ్ల స్థలాన్ని మంజూరు చేసి అదే విధంగా పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వానికి శాంతియుతంగానే తెలియజేయడానికి ఈ యొక్క చర్యగా చలో గన్ పార్క్ కార్యక్రమం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి, రాష్ట్ర యువజన కో కన్వీనర్ అన్నం ప్రవీణ్, జిల్లా కార్యదర్శి మూడెడ్ల కుమారస్వామి, నియోజక వర్గం కార్యదర్శి ఆరే రమేష్ రెడ్డి, నాయకులు పెద్ది కుమార్, నగ్రా భూమిరెడ్డి, గురుకుంట్ల రాజీరూ, మారపల్లి అంజన్న, మహేంద్ర చారి, తాడెం దిలీప్, రేణికుంట్ల రవి, బిజిగిరి శ్రీకాంత్,పూరేళ్ల శ్రీనివాస్ ఆకినపల్లి వెంకటేష్, గురుకుంట్ల సాంబయ్య, గుడికందుల రాజయ్య, రామంచ రామకృష్ణ, రవీంద్ర చారి, తదితరులు పాల్గొన్నారు.

# బోయినపల్లి వినోద్ కుమార్ సేవలు మరువలేనివి

## రైతు ప్రజాసంఘాలసమాఖ్య అధ్యక్షుడు పోలాడి రామారావు

**హుజురాబాద్**

తెలంగాణ రాష్ట్ర సాధన లో రాష్ట్ర ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షుడు మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ జాతీయ స్థాయిలో రాజకీయ పార్టీల మద్దతు కోసం చేసిన లాబీయింగ్ అమోఘమని రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు పేర్కొన్నారు.కరీంనగర్ లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలోమంగళవారం నిర్వహించిన బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలో పోలాడి రామారావు పాల్గొని నాయకులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసే మాట్లాడారు.తెలంగాణా రాష్ట్ర సాధనలో డిల్లీ వేదికగా జాతీయ రాజకీయ పార్టీల మద్దతు కోసం వినోద్ కుమార్ విశేషంగా లాబీయింగ్ చేసి తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను వివరించి దేశవ్యాప్తంగా మన గళాన్ని వినిపించారన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో నీళ్ళు నిధులు నియామకాల్లో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని పాలకుల వివక్షను పార్లమెంట్ సాక్షిగా ఎలుగెత్తి ఎంపీ గా బోయినపల్లి వినోద్ కుమార్ అనర్గళంగా సమర్ధ వంతంగా వినిపించారన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత రైతులకు పెట్టుబడి సహాయం కోసం తమ ప్రజా సంఘాల వినతి మేరకు అప్పుడు ఎంపీ గా ఉన్న బోయినపల్లి సీఎం కేసీఆర్ కు వివరించి రైతు బంధు పథకం ప్రవేశ పెట్టడం లో కీలక పాత్ర పోషించారన్నారు. స్మార్ట్ సిటి స్కీమ్ కు సరిపడే అర్హత



జనాభా లేకున్నా అప్పటి కేంద్ర పట్టణాభవృద్ధిశాఖ మంత్రి వెంకయ్యనాయుడు ను ఒప్పించి కరీంనగర్ పట్టణాన్ని స్మార్ట్ సిటీ పథకం క్రింద ఎంపిక చేయించడం తో నేడు కరీంనగర్ పట్టణ అభివృద్ధిలో వినోద్ కుమార్ కృషి మరువలేనిదని రామారావు కొనియాడారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నీటి పారుదల నూతన కాలువలకు ముఖ్యంగా సిరిసిల్ల చొప్పదండి, హుస్నాబాద్, హుజురాబాద్,మానకొండూర్ ప్రాంతాల రైతులకు వినోద్ కుమార్ చొరవతో ఎంతో మేలు చేకూరిందన్నారు. ఉద్యోగులు ఉపాధ్యాయుల, వాకింగ్ వ్యాయాయమ,విద్యార్థుల సమస్యల పరిష్కారంకోసం కృషి చేశారన్నారు. పార్కుల అభివృద్ధి,జాతీయ రహదారుల నిర్మాణం ముఖ్యంగా సిద్ధి పేట్ నుంచి హుస్నాబాద్ మీదుగా ఎల్కతుర్తి వరకు అలాగే వరంగల్ కరీంనగర్ జగిత్యాల నూతన గ్రీన్ ఫీల్డ్ రహదారుల రూపకల్పనకు వినోద్ అధికారుల వెంట పడి కేంద్రానికి ప్రతిపాదనలు పంపించి అట్టి రహదారుల మంజూరి లో ప్రముఖ పాత్ర వహించారని . సదాశివ పల్లి మానేర్ నది పై తీగల బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయించారని.రివర్ ఫ్రంట్ నిర్మాణం వేగవంతం చేశారన్నారు. వినోద్ కుమార్ పార్లమెంట్లో లేని లోటు నేడు స్పష్టంగా కనబడుతుందన్నారు.అన్ని వర్గాల సమస్యలు ఆలకించి పరిష్కరించే బోయినపల్లి వినోద్ కుమార్ కు రైతు ప్రజాసంఘాల తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు పోలాడి రామారావు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెండ్యాల కేశవ రెడ్డి, చెన్నమ నేని పురుషోత్తంరావు, పెండ్యాల రాంరెడ్డి, బుస్సా శ్రీనివాస్ , డాక్టర్ దీపక్ బాబు అండెం రమణా రెడ్డి, రవీందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## "జీ టీవీ" రిపోర్టర్ ఖాజాపాషా (లడ్డు)ను పరామర్శించిన జర్నలిస్టులు



**తొలి అడుగు న్యూస్ - షాద్ నగర్ :**

షాద్ నగర్ "జీ టీవీ" రిపోర్టర్ ఖాజాపాషా (లడ్డు) ను మంగళవారం స్థానిక జర్నలిస్టులు పలువురు పరామర్శించారు. శ్రీనగర్ కాలనీలో నివాసముంటున్న సీనియర్ ఎలక్ట్రానిక్ మీడియా నాయకులు, రిపోర్టర్ ఖాజాపాషా (లడ్డు) ను సీనియర్ జర్నలిస్టులు కెపి, కస్తూరి రంగనాథ్, రాఘవేందర్ గౌడ్, బాలు ఎస్బి, రాకేష్, దిశ ఆర్కే, కృష్ణ, జగన్, బైరమోనీ మహేష్, రవి తదితరులు పరామర్శించారు. ప్రమాద సంఘటనపై అడిగి తెలుసుకున్నారు. జాతీయ రహదారిపై జరుగుతున్న ప్రమాద ఘటనలు వాటికి సంబంధించిన కారణాలు ప్రమాద సూచికలు తదితర అంశాలపై ట్రాఫిక్ శాఖతో మీడియా మాట్లాడే విధంగా ప్రయత్నం చేయాలని ఈ సందర్భంగా సూచించారు. అతివేగం, ట్రాఫిక్ రూల్స్ పాటించని భారీ వాహనాల గురించి ట్రాఫిక్ శాఖకు ఫిర్యాదు చేయాలని మీడియా ప్రతినిధులు సూచించారు.

**రిపోర్టర్ ఖాజాపాషా (లడ్డు)ను పరామర్శించిన జమ్రుత్ ఖాన్**

రిపోర్టర్ ఖాజాపాషా (లడ్డు)ను స్థానిక మైనార్టీ కాంగ్రెస్ నేత జమ్రుద్ ఖాన్ మంగళవారం ఆయన స్వగృహంలో కలిసి పరామర్శించారు. లింగారెడ్డిగూడెం వద్ద జరిగిన ప్రమాద ఘటన సమాచారం తెలుసుకొని ఆయన రిపోర్టర్ ను పరామర్శించారు. రోడ్లపై ప్రయాణించేటప్పుడు అత్యంత జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని మనం కరెక్ట్ దారిలో వెళ్లినప్పటికీ అవతలి వ్యక్తులు కూడా ప్రమాదాలు చేసే అవకాశాలు ఉంటాయని జాగ్రత్తగా ఉండాలని సూచించారు. జరిగిన ప్రమాద ఘటన దురదృష్టకరమని ఇందులో తీవ్ర గాయాలు ఎవరికి కాలేదని దేవుడి దయ వల్ల అందరు క్షేమంగా ప్రమాదం నుండి బయటపడడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు..

## దాడులు దౌర్జన్యాలు మన సంస్కృతి కాదు

**షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్**

**నిందితులను కఠినంగా శిక్షించాలి - బాదేపల్లి సిద్ధార్థ**

**కాంగ్రెస్ నాయకుడు చిలకమర్రి రవీందర్ రెడ్డి ని పరామర్శించిన నాయకులు**



**తొలి అడుగు న్యూస్ - షాద్ నగర్ :**

దాడులు దౌర్జన్యాలు మన సంస్కృతి కాదని స్నేహపూరితమైన వాతావరణంలో గ్రామీణ పల్లెలు ఉండాలని షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, అదేవిధంగా కాంగ్రెస్ నాయకుడు చిలకమర్రి రవీందర్ రెడ్డి పై దాడులు చేసిన వారిపై కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ సీనియర్ నేత మాజీ ఎంపిటిసిల సంఘం రాష్ట్ర నాయకుడు బాదేపల్లి సిద్ధార్థ డిమాండ్ చేశారు. ఇటీవల హత్యాయత్నానికి గురైన కాంగ్రెస్ నాయకుడు చిలకమర్రి రవీందర్ రెడ్డిని ఆయన స్వగృహంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ మరో సీనియర్ నాయకుడు బాదేపల్లి సిద్ధార్థ తదితరులు ఆయనను పరామర్శించారు. పెద్ద ఆపద తప్పిందని స్థానికులు స్పందించకపోతే కొంచెం లో ప్రాణం పోయేదనీ అన్నారు. సమాజంలో ఇలాంటి దాడులు సరికావని పేర్కొన్నారు. నిందితుల వెనుక ఎవరు కుట్ర చేశారో పోలీసులు చేదించి వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని దీని వెనుక ఉన్న కుట్టను విచినం చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. చిలకమర్రి రవీందర్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు..

## అర్హులైన అందరికి దళిత బంధు అందేలా కృషి చేస్తాం..దళిత బంధు సాధన సమితి నాయకులు..

**నిధుల విడుదలకు కృషి చేసిన ప్రణవ్ బాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు.**



2024 వ సంవత్సరం డిసెంబర్ 27న దళితబందు రెండవ విడత నిధులు మంజూరు చేయాలనీ,నియోజకవర్గంలోని దళిత బంధు లబ్ధిదారులను ఏకంచేసి హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ని పలుమార్లు కలిసి వినతిపత్రం ఇవ్వగా సానుకూలంగా స్పందించిన ప్రణవ్ దళితబందు నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇవ్వగా,ఇచ్చిన మాట ప్రకారం జనవరి 27న తెలంగాణ ప్రభుత్వం నుండి %బాజ% కార్పొరేషన్ నుండి దళితబంధు నిధులు మంజూరు చేయాలనీ ఆర్డర్ కాపీ జారీ చేసారనీ,నిధులు రావడానికి కృషి చేసిన ప్రణవ్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు దళిత బంధు సాధన సమితి నాయకులు.అనంతరం వారు మాట్లాడుతూ ఆర్డర్ కాపీ వచ్చిన అనంతరం ఎమ్మెల్సీ కోడ్ రాగా మార్చి 10న ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ ను కలిసి వెంటనే మంజూరు చేయాలనీ సాధన సమితి సభ్యులం వినతిపత్రం అందించగా మే 25న గ్రౌండింగ్ ప్రక్రియ మొదలుపెట్టారనీ,ఇప్పటివరకు నియోజకవర్గంలో లక్ష నుండి రెండు లక్షలలోపు ఉన్న లబ్ధిదారులకు 300 మందికి నిధులు విడుదలయ్యాయని,అర్హులైన ప్రతి లబ్దిదారునికి దళిత బంధు అందుతుందని ఎవరుఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరంలేదని అన్నారు.ఎన్నికల తరువాత కూడా ఈ ప్రక్రియ కొనసాగుతుందని,ప్రభుత్వానికి సానుకూలంగా ఉండి ప్రతి ఒక్క లబ్ధిదారులకు దళితబందు సాధన సమితి పక్షాన తెలియజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో దళితబందు సాధన సమితి నాయకులు కోలుగూరి సురేష్ ,మహంకాళి రమేష్,కోలుగూరి నరేష్,కోడెపాక రక్షిత్,రామంచ రాకేష్,అకినపల్లి ఆకాష్,ఇనుగాల బిక్షపతి,గాజుల కుమార్ పాల్గొన్నారు..

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక
UDYAM - TS-25-0027265

# స్కాలర్షిప్‌లు విద్యార్థుల హక్కు

- పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలి.
- తెలంగాణ వ్యాప్తంగా 8158 కోట్లు పెండింగ్ లో ఉన్న విద్యార్థుల స్కాలర్షిప్లు - ఎస్ఎఫ్ఐ
- షాద్ నగర్ చౌరస్తాలో విద్యార్థులలో కలిసి ఎస్ఎఫ్ఐ నాయకులు ధర్నా
- నిరసనలకు వ్యతిరేకంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించిన పోలీసులు



**తొలి అడుగు న్యూస్ - షాద్ నగర్ :**

పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు మరియు విద్యార్థులు డిమాండ్ చేశారు. మంగళవారం షాద్నగర్ చౌరస్తాలో పలు కళాశాలల విద్యార్థులతో కలిసి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వడ్ల శ్రీకాంత్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఐయాం నుండి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి 18 నెలలు పూర్తయినప్పటికీ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కేవలం రంగారెడ్డి జిల్లా సంబంధించిన విద్యార్థులకు చెల్లించాల్సిన 750 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ లో పెండింగ్ లో ఉన్నాయని అలాగే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 8158 కోట్ల రూపాయలు ఇప్పటివరకు పిల్లలకు విడుదల చేయకపోవడం ప్రభుత్వం యొక్క బాధ్యత రాహిత్యంగా బావించవలసి వస్తుందని నిరుపేదలైన విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన స్కాలర్షిప్ లను వెల్డింగ్ లో పెట్టడం ద్వారా విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ధర్నాలు నిర్వహించిన అక్రమ అరెస్టులు చేస్తున్నారే తప్ప ఇప్పటివరకు ఎలాంటి స్కాలర్షిప్లు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు మరియు విద్యార్థులు షాద్నగర్ చౌరస్తాలో వాహనాలను అడ్డుకొని ధర్నా నిర్వహించడం ద్వారా కొంతసేపు వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది దీంతో అక్కడికి చేరుకున్న పోలీసులు ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థులు అడ్డుకోవడంతో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొన్నాయి. తద్వారా పోలీసులు విద్యార్థులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న కోట్ల స్కాలర్‌షిప్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ స్కాలర్షిప్లు బిక్ష కాదు విద్యార్థుల హక్కు అని అన్నారు. రాష్ట్రంలోని వేలాది మంది పేద, మధ్య తరగతి విద్యార్థులు స్కాలర్‌షిప్ అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఫీజుల కట్టలేని స్థితిలో ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయన్నారు. బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ టౌన్ అధ్యక్షకార్యదర్శులు సుమయిర్, శివ శంకర్ టౌన్ ఉపాధ్యక్షులు అదిల్ మరియు ఎస్ఎఫ్ఐ నాయకులు యూసుఫ్, మజర్, ఆరీఫ్, హర్ష, రెహమాన్, అబ్బు, సుభాన్, ఆరీఫ్, అయాన్, మహేష్, శమి, ఫాయ్యుమ్, వందల మంది విద్యార్థులు పాల్గొన్నారు..

# స్వశక్తిని చాటండి.. కోటి వెలుగులు అందుకోండి







- మహిళలతో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు..
- అసెంబ్లీ పరిధిలో 3,418 చెక్కులు అందజేత.. చెక్కుల విలువ 3.29 కోట్లు..
- మంత్రికి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి, నాయకులు..
- కార్యక్రమానికి హాజరైన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి
- జోరుగా.. హుషారుగా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం

**తొలి అడుగు న్యూస్ - షాద్ నగర్ :**

ప్రభుత్వం అన్ని రంగాలలో మహిళలకే పెద్ద పీట వేసింది.. ఉపాధి దిశగా వారిని ఉన్నతికి చేర్చేందుకు రంగం సిద్ధం చేసింది.. మహిళలు మీ శక్తిని చాటండి.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్దేశించినట్లుగా కోటిని దాటి కోటీశ్వరులుగా వెలుగొందండి.. అంటూ మంత్రి శ్రీధర్ బాబు ఆకాంక్షించారు. షాద్ నగర్ పట్టణంలోని రెడ్ రోజ్ గార్డెన్ లో మంగళవారం ఇందిరా మహిళా శక్తి కింద 3418 మంది మహిళా సంఘాలకు రూ.3.29 కోట్లు చెక్కుల రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వైయస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇచ్చి వ్యాపార, కుటీర పరిశ్రమల దిశగా ప్రోత్సహించడం జరిగిందని, ఇప్పుడు మళ్లీ అలాంటి ప్రయోజనం కరమైన పథకాన్ని ఇందిరా శక్తి రూపంలో ప్రభుత్వం ముందుకు తెచ్చిందని గుర్తు చేశారు. మహిళలు విడివిడిగా వ్యాపారాలు చేసి గడ్డి పోచల్లా మిగిలిపోకుండా, కలిసికట్టుగా వ్యాపార రంగంలోకి వెళ్లి గడ్డిమోపులా మారాలని అప్పుడే వారి ఆర్థిక శక్తి బలంగా ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజల జీవితాలను మార్చే ప్రయోజనకరమైన పథకాలని కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకువస్తుందన్నారు. ఇందులో భాగంగానే మహిళలను పారిశ్రామిక రంగంలోనూ, వ్యాపార రంగాలలోనూ ముందుకు తీసుకెళ్లాలని దృక్పథంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు వెల్లడించారు. మహిళల కోసం గోదాముల నిర్వహణ, క్యాంటీన్లు, ఆర్టీసీ బస్సుల నిర్వహణ, పెట్రోల్ బంకుల నిర్వహణ లాంటి ఎన్నో కార్యక్రమాలను వ్యాపారాల రూపంలో చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తుంది అన్నారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా లేకపోయినా తమ ప్రభుత్వం ప్రజల కోసం, ముఖ్యంగా మహిళల కోసం ఎంతో శ్రమిస్తుందని దీనిని అర్థం చేసుకొని మహిళలు తమకు ఆశీస్సులు అందించాలని పేర్కొన్నారు.

**అప్పులు నెత్తిన రుద్దారు..**

గత పాలకులు పదేళ్ల పాలనలో విద్యను పట్టించుకోలేదు, వైద్య రంగాన్ని నిర్లక్ష్యం చేశారు, మహిళల కోసం ఒక్క పథకం కూడా తీసుకురాలేదు.. కానీ కోట్లాది రూపాయలు అప్పులు మాత్రం చేశారని మంత్రి శ్రీధర్ బాబు ధ్వజమెత్తారు. గత ప్రభుత్వం తీసుకున్న అప్పులకు నెలకు ఏడు కోట్ల రూపాయల చొప్పున మిక్కిలిస్తున్నామని ఇంత చేసిన మహిళలను విస్మరించలేదని గుర్తు చేశారు. పదేళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని దుస్థితి గత ప్రభుత్వానిదని ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వం ఈనెల 25 నుంచే కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తుందని స్పష్టం చేశారు. రాబోయే సంవత్సర కాలంలో కోటి మంది మహిళలను సులువుగా కోటీశ్వరులను చేస్తామని ఆయన స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం దశలవారీగా హామీలు నెరవేర్చుకుంటూ వస్తుందని, ఉచిత బస్సు, ఉచిత కరెంటు వంటివి ఇందులో భాగమే అన్నారు. త్వరలో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని అన్నారు. తమ ప్రభుత్వం 98 రోజుల్లో 90 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా రూపంలో చెల్లించిందని స్పష్టం చేశారు. అంతకుముందు రైతు రుణమాఫీ కూడా చేయడం జరిగిందని అన్నారు. ప్రజా పాలన ద్వారా ప్రతి ఒక్కరికి పథకాలు వర్తించేలా కృషి చేశామని స్పష్టం చేశారు. షాద్ నగర్ నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎంతగానో అభివృద్ధి చేస్తున్నాడని, అతనే నియోజకవర్గ ప్రజల భవిష్యత్తుకు భరోసా అన్నారు. ముఖ్యమంత్రితో కొట్లాడి అభివృద్ధి పనులను సాధించడంలో ఆయన ముందు వరసలో ఉంటారని స్పష్టం చేశారు.

**సోలార్ ప్లాంట్ లు..**

మహిళల కోసం కొత్తగా సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకునే అవకాశం కూడా ప్రభుత్వం కల్పిస్తుందని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. ఈ సోలార్ ప్లాంట్ల ద్వారా ఒక మెగావాటు విద్యుత్ తయారు చేస్తే కోటి రూపాయల వరకు ఆదాయం పొందే అవకాశం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

**ఇది తథ్యం.. ఇదే సత్యం: ఎమ్మెల్యే**

కాంగ్రెస్ ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయబోతున్నారు ఇది తథ్యం.. ఇదే సత్యం.. అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. అధికారంలోకి రాగానే ఉచిత బస్సులు, ఉచిత కరెంటు, చౌక ధరకు గ్యాస్ వంటి కార్యక్రమాలు మహిళల కోసమే చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పుడు మహిళల కోసం ప్రత్యేకంగా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని చేపట్టడం ఎంతో ప్రయోజనకరమని స్పష్టం చేశారు. తీసుకున్న డబ్బులు సక్రమంగా కడితే తిరిగి రుణాలు ఇవ్వడం జరుగుతుందని ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గత కెసిఆర్ పాలనలో మహిళా శక్తి పూర్తిగా నిర్వీర్యమైందని పేర్కొన్నారు. బంగారు తెలంగాణ అని చెప్పి బాతు గుడ్డు కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. ఏ ఎండకు ఆ గొడుగు పట్టే నాయకులను నమ్మవద్దని, సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ల ఆశయాలకు అనుగుణంగా ముందుకు నడిచే కాంగ్రెస్ పార్టీని మాత్రమే నమ్మాలని స్పష్టం చేశారు. కొత్త రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు వంటి కార్యక్రమాల ద్వారా ఇచ్చిన ప్రతి హామీని సీఎం నెరవేరుస్తున్నాడని ప్రశంసించారు. భవిష్యత్తులోనూ అన్ని వర్గాల ప్రజల కోసం చాలా కార్యక్రమాలను చేపట్టబోతున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి స్థానిక నాయకులు మహిళా సంఘాల నాయకురాలు తదితరులు పాల్గొన్నారు..

# జనగామ అమ్మ ఫౌండేషన్ అద్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం

**జనగామ,జులై 22 తొలిఅడుగు న్యూస్ దిన పత్రిక**

ఈరోజు పడకంటి సోమలక్ష్మి మొదటి సంవత్సరికం సందర్భంగా కుటుంబ సభ్యులు పడకంటి ఆంజనేయులు పడకంటి అనురాధ సాహితీ మని శరణ్ వెంకన్న కుంట జనగామ రైల్వే స్టేషన్ వద్ద మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించి నిరుపేదలకు అనాధలకు నిరాశ్రయులకు ఆహారాన్ని అందించి ఘనంగా మొదటి సంవత్సర వేడుకలు జరుపుతున్నారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజు మాట్లాడుతూ జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో ఈరోజు పడకంట సోమలక్ష్మి జ్ఞాపకార్థం అన్నదానం నిర్వహించిన కుటుంబ సభ్యులకు అమ్మ ఫౌండేషన్ టీం తరపున ధన్యవాదాలు తెలియజేశారు భారత దేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు ఈ సేవ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు పందుగ నరేష్, బోట్ల సాయి, బింగి నరసింహులు ,అనంతుల అంజి మామ ,కొత్తపెల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు



## హుజురాబాద్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన డిసిపి భీమ్ రావు

**హుజురాబాద్ నియోజకవర్గం**



హుజురాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో అనుమానితులపై, రౌడీలపై తగిన నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని జిల్లా అడిషనల్ డిసిపి భీమ్ రావు అన్నారు. మంగళవారం హుజూరాబాద్ పోలీస్ స్టేషన్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో రికార్డులను ఆయన పరిశీలించారు. పోలీస్ స్టేషన్లో గల వాహనాలు, ప్రాపర్టీ, తదితర రికార్డులను తనిఖీ చేసి వాటి నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం పోలీసు స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులను సాదరంగా రిసీవ్ చేసుకుని వారికి న్యాయం జరిగేటట్లు చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ టౌన్ సిఐ టి కరుణాకర్, హుజురాబాద్ రూరల్ సిఐ పులి వెంకటగౌడ్, ఎస్ ఐ లు యూనస్ అహ్మద్ అలీ, డి రాధా కిషన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## హుజురాబాద్‌లో ఘనంగా మాజీ ఎంపీ వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు

**హుజురాబాద్**



కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు మంగళవారం హుజురాబాద్ పట్టణంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. వినోద్ కుమార్ ఉమ్మడి జిల్లాకు, తెలంగాణ రాష్ట్రానికి అందించిన సేవలను పలువురు కొనియాడారు. ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు రమాదేవి, సుశీల, శ్రీనివాస్ గౌడ్, తోగరు సదానందం, ఉమామహేశ్వర్, కుమారస్వామి, నాయకులు చందా గాంధీ, అంజదుల్లా ఖాన్, పూర్ణచందర్, కిరణ్ గౌడ్, ఇమ్రాన్, నరేష్, అనిల్ యాదవ్, పీ కృష్ణ, శ్రీధర్ గౌడ్, తులసి లక్ష్మణమూర్తి, కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## బండి కొని ఇవ్వలేదని పురుగుల మందు తాగిన విద్యార్థి మృతి..

**వీణవంక మండలం**

వీణవంక మండలం ఇప్పలపల్లి గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రైతు చుక్క సదయ్య కుమారుడు ఆదిత్య (10వ తరగతి విద్యార్థి) పురుగుల మందు తాగి మృతి చెందాడు. ఆదిత్య ఇల్లందకుంట మండలంలోని గాలిపల్లిలో ఉన్న జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడు. జూలై 18న సెలవుల నేపథ్యంలో ఆదిత్య తన ఊరికి వచ్చాడు. ఈ క్రమంలో అతను తల్లిదండ్రులను బండి కావాలని అడిగాడు. తల్లిదండ్రులు కొన్ని రోజుల తర్వాత కొనిస్తామని చెప్పారు. అయితే జూలై 20వ తేదీ రాత్రి భోజనం చేసిన తర్వాత రాత్రి 11:30 గంటల సమయంలో తన తల్లికి పురుగుల మందు తాగానని చెప్పాడు. తక్షణమే కుటుంబసభ్యులు ఆదిత్యను కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ జూలై 22వ తేదీ ఉదయం 11:50 గంటలకు ఆదిత్య మరణించాడు. ఈ ఘటనపై ఆదిత్య తండ్రి చుక్క సదయ్య ఫిర్యాదు మేరకు ఎస్ఐ ఆవుల తిరుపతి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్టు తెలిపారు. ?

## జూలై 23న జరిగే విద్యాసంస్థల బందును జయప్రదం చేయండి ఎఐఎస్ఎఫ్

**జనగామ,జులై 22 తొలిఅడుగు న్యూస్ దిన పత్రిక**



విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జూలై 23న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని కోరుతు స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలో ఏ ఐ ఎస్ ఎఫ్ పిలుపునిచ్చింది. ఈ సమావేశంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ ఎండీ యునస్ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడుస్తున్న ప్రభుత్వ విద్యాసంస్థలను గాలికి వదిలేయడం సరైనది కాదు. పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు గత మూడు సంవత్సరాల నుండి రావలసిన స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ 8000. వేల కోట్ల బకాయిలు పెండింగ్ లో ఉండడంతో విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదువుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది. కాలేజీ యజమాన్యాలు ఫీజులు కడితేనే సర్టిఫికెట్స్ ఇస్తామని వేధిస్తున్నారని గత ప్రభుత్వం మన ఊరి మనబడి అనే కార్యక్రమం పెట్టి ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉన్న మూత్రశాలలను మరుగుదొడ్లను వంటశాలలను పాత బిల్డింగ్లను కూల్చివేసి కొత్తవి కడతామని చెప్పి వదిలేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మ ఆదర్శ కమిటీలు వేసి కనీసం విద్యార్థులకు అందించవలసిన మూత్రశాలలు మరుగుదొడ్లనైన నిర్మించకపోవడం వల్ల విద్యార్థులు బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది అమ్మాయిలు,అబ్బాయిలు బయటికి వెళ్లడం వల్ల అనేక రకాల సమస్యలను ఎదుర్కొంటున్నారు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలోని భవనాలు,మరుగుదొడ్లు, మూత్రశాలలు,వంట గదులను వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు రాష్ట్రంలో కార్పొరేట్, ప్రయివేట్ విద్యాసంస్థలలో విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవోలు చట్టాల ప్రకారం ఏ ఒక్క ప్రైవేటు ,కార్పోరేట్ విద్యా సంస్థలు నడవడం లేదు ఎవరికి వారే ఇష్టానుసారంగా ఫీజుల దోపిడి చేస్తున్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ఫీజుల నియంత్రణ చట్టాన్ని ప్రైవేటు,కార్పొరేట్ విద్య సంస్థలో పకడ్బందీగా అమలు చేయాలి. నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీ లో తీర్మానం చేయాలని తదితర డిమాండ్స్ పైన జూలై 23న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బందుకు పిలుపునివ్వడం జరిగింది. ఈ బందుకు విద్య సంస్థల యాజమాన్యాలు, విద్యార్థులు మేధావులు సహకరించి విజయవంతం చేయాలని ఈ సంధర్భంగా కోరారు